

ఉదయం

విజయవాడ
బుధవారం
21—8—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 139
పుటలు : 6
వెల : 25 పైసలు

22 క్యే. టి. బంగారు అందమైన నగలు & ఆకర్షణీయమైన వెండి పాత్రలు
మా సీలు నాణ్యతకు ప్రతిరూపము
బాపాలాల్ & కం.
నగల ఉత్పత్తిదారులు, రతన్ బజారు, సికింద్రాబాద్-3

5వ రాష్ట్రపతిగా శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఘనవిజయం



5 వ రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్

'ఇప్పటి రూపాయికి విలువ వుంటే కదా తగ్గించడానికి యోచించడానికి!'

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఫక్రుద్దీన్‌అలీ అహ్మద్ నేడు భారత రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. రాష్ట్రపతి పదవికి నచ్చినవారిలో ఆయన అయిదవ వారు.

శ్రీ అహ్మద్ వయస్సు 69 సంవత్సరాలు. ఆగస్టు 24వ తేదీన ఆయన రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేస్తారు.

రాష్ట్రపతి ఎన్నిక వోట్ల లెక్కింపు నేడు రోజల్లా జరిగింది. 7,56,587 వోట్లతో శ్రీ ఫక్రుద్దీన్ ఘనవిజయం సాధించినట్లు నేటి సాయంత్రం ప్రకటించబడింది. అంటే మొత్తం పోలయిన చెల్లే వోట్లలో 80.2 శాతం వోట్లు ఆయనకు రాగా, ఆయనతో పోటీ చేసిన సమిష్టి ప్రతిపక్షం అభ్యర్థి, విస్తృత సోషలిస్టు పార్టీ నాయకుడు అయిన శ్రీ త్రిదిబ్‌కుమార్ చౌధురికి 19.8 శాతం వోట్లు వచ్చాయి.

శ్రీ చౌధురికి మొత్తం 1,89,196 వోట్లు వచ్చాయి.

నేటి ఉదయం 11—30 గంటలకు ప్రారంభమైన వోట్ల లెక్కింపు సాయంత్రం 4—30 గంటలు కావడానికి కొద్ది సేపు ముందుగా ముగిసింది. ఎన్నికల ప్రధాన కమిషనర్ శ్రీ టి. స్వామినాథన్ ఎన్నిక ఫలితం ప్రకటించారు.

లాంఛనపూర్వకమైన ప్రకటన జరిగే ముందు ఫలితాలను టెలిఫోన్ ద్వారా శ్రీ అహ్మద్‌కు, వోట్ల తొలిలెక్కింపు జరుగుతున్న సమయంలో అక్కడే ఉన్న ఆయన ప్రత్యర్థి శ్రీ చౌధురికి స్వయంగాను తెలియజేయడం జరిగింది.

రాష్ట్రాల వోట్లకు సంబంధించిచూస్తే మొత్తం 4,60,974 వోట్లలోను 3,67,714 వోట్లు అనగా 77.7 శాతం శ్రీ అహ్మద్‌కు రాగా, శ్రీ చౌధురికి 93,760 వోట్లు అనగా 20.30 శాతం వచ్చాయి. పార్లమెంట్ వోట్లలో శ్రీ అహ్మద్‌కు 80.5 శాతం వోట్లు వచ్చాయి. పార్లమెంట్‌కు చెందిన నాలుగు వోట్లు, రాష్ట్రాలకు చెందిన 46 వోట్లు చెల్లలేదు. వీటి మొత్తం విలువ 9851.

శ్రీ అహ్మద్ 1905 మే 13వ తేదీన జన్మించారు. అస్సాం రాజకీయాల్లో ఆయన కీలక పాత్ర వహించారు. ఆధునిక అస్సాం నిర్మాతల్లో ఒకరుగా ఆయన ప్రసిద్ధి చెందారు. 1966 జనవరిలో కేంద్ర మంత్రి వర్గంలో చేరి నీటిపారుదల విద్యుచ్ఛక్తి, పారిశ్రామికాభివృద్ధి శాఖలు నిర్వహించి 1970 జూన్ 27న ఆహార, వ్యవసాయ శాఖలోకి మారారు. రాష్ట్రపతి ఎన్నికలో పోటీచేయడానికి కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించబడిన తర్వాత ఆయన ఆ పదవికి రాజీనామా యిచ్చారు.

ఓట్లు లెక్కింపు వివరాలు

రాష్ట్రపతి ఎన్నిక వోట్ల లెక్కింపు నేటి ఉదయం పార్లమెంటు భవనంలో ప్రారంభమైంది.

తొలిజట్టు బ్యాలెట్ పెట్టెలు అయిదు రాష్ట్రాలవి—ఆంధ్రప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఒరిస్సా, యు. పి.లవి— ముందుగా తెరవి లెక్కింపు ప్రారంభించారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌తో ముఖాముఖి పోటీచేస్తున్నఎనిమిది ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ త్రిదిబ్‌కుమార్ చౌధురి వోట్ల లెక్కింపునకు ముందు జరిగిన ఏర్పాట్లను పరిశీలించారు.

కాంగ్రెసు పార్టీ తరపున పార్లమెంటరీ వ్యవహారాలశాఖలో మంత్రి శ్రీ హోంమెహతా హాజరైనారు.

అయిదుజట్లుగా వోట్లపెట్టెలు తెరవి లెక్కింపు జరిగింది. తొలిజట్టులో ఆంధ్రప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఒరిస్సా, యు. పి.లవి, రెండవ జట్టులో అస్సాం, హిమాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, పశ్చిమబెంగాల్‌వి, మూడవ జట్టులో బీహార్, కాశ్మీర్, మణిపూర్, రాజస్థాన్, వాల్లవ జట్టులో గుజరాత్, కర్నాటక, మేఘాలయ తమిళనాడువి, అయిదవ జట్టులో కేరళ, నాగాలాండ్, త్రిపుర, అరవ జట్టులో పార్లమెంటు సభ్యుల వోట్లు, లెక్కింపు జరిగింది.

పి. పి. ఐ., మున్సింటర్గు రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనలేదు. మిగిలిన అన్ని పార్టీల సభ్యులు వోటు చేశారు. పశ్చిమబెంగాల్‌లో పి. పి. ఎం., లెజిస్లేటివ్ సభ్యులు, అసెంబ్లీ కార్యక్రమాలు బాయికాట్‌చేస్తూ ఈ ఎన్నికలో పాల్గొనలేదు.

తొలి ఫలితాలు

తొలిజట్టు పెట్టెలలోని వోట్ల లెక్కింపు తొలి ఫలితాల వివరాలు 12—50 గం.లకు ప్రకటించారు. అందులో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్‌కు వోట్ల ఆధిక్యత అందులోని నాలుగు రాష్ట్రాలలో హెచ్చుగా వున్నట్లు తెలియ వచ్చింది.

తొలిజట్టువోట్ల లెక్కింపుపూర్తి ఫలితం 1—15 గం.లకు తెలిసింది. ఈ అయిదు రాష్ట్రాలలోను శ్రీఫక్రుద్దీన్‌కు1,37,973 వోట్లురాగా, ప్రత్యర్థి శ్రీ చౌధు0కి54217 వోట్లు వచ్చాయి. అంటే ఈఅయిదురాష్ట్రాలలోను శ్రీ ఫక్రుద్దీన్‌కు అధికంగా వచ్చిన వోట్లు 83756.

రెండవజట్టుగా అస్సాం, హిమాచల్‌ప్రదేశ్ మహారాష్ట్ర, పంజాబ్, పశ్చిమబెంగాల్ వోట్ల లెక్కింపు పూర్తికావడంతో శ్రీఫక్రుద్దీన్‌కు వచ్చిన వోట్ల ఆధిక్యత 173 వోట్లకు పెరిగింది. శ్రీఫక్రుద్దీన్‌కు ఈపదిరాష్ట్రాలలోను 2,38,827 వోట్లురాగా, శ్రీ చౌధురికి 65,085 వోట్లు వచ్చాయి.

ఆంధ్రప్రదేశ్‌లో హెచ్చుగా వోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : రాష్ట్రపతి ఎన్నికలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసన సభ్యులు 220 మంది మాత్రమేలోక్ సభ 33 మంది కూడా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్‌కు వోటు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ వోట్ల లెక్కింపు జరిగినప్పుడు తెలియవచ్చింది. ముందుగా హర్యానా వోట్లు లెక్కించారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ వోట్లు లెక్కించారు. ఆంధ్రప్రదేశ్‌కాని పి. పి. ఐ. సభ్యులు ఎనిమిదిమంది మాత్రమే కాక మరికొమ్మిదిమంది—లంబాలో కొందరు ఇండిపెండెంట్లు, కొందరు ప్రాంతీయమైన పార్టీలు పెండియాలు వోటింగ్‌లో పాల్గొనలేదని కూడా వెల్లడైనది.

287 మంది సభ్యులున్న ఆంధ్రప్రదేశ్, శాసనసభలో సి. పి. ఎం. సభ్యులుఒకరు ప్రాంతీయ పార్టీల సభ్యులు 39 మంది ఇండిపెండెంట్లు 9 మంది వున్నారు. ఒక మంది విమానంలో బయలుదేరి న్యూఢిల్లీ వెడతారు.

రాష్ట్రపతి ఎన్నిక వోట్ల వివరాలు

రాష్ట్రం పేరు	శ్రీ అహమ్మద్	శ్రీ చౌధురి
1. ఆంధ్రప్రదేశ్	38456	2128
2. హర్యానా	3184	1116
3. మధ్యప్రదేశ్	31725	6909
4. ఒరిస్సా	10728	9536
5. ఉత్తరప్రదేశ్	48880	34528
6. అస్సాం	12032	1408
7. హిమాచల్‌ప్రదేశ్	3060	357
8. మహారాష్ట్ర	44132	4301
9. పంజాబ్	8450	3380
10. పశ్చిమ బెంగాల్	33180	1432
11. కాశ్మీర్	5376	336
12. మణిపూర్	972	0
13. రాజస్థాన్	20860	3220
14. తమిళనాడు	33792	3344
15. కేరళ	5957	9821
16. బిహార్	35931	6726
17. నాగాలాండ్	531	0
18. మేఘాలయ	918	0
19. త్రిపుర	1066	468
20. కర్నాటక	22984	4760
	3,67,214	93,760

లోక్‌సభలో గంద్రగోళం: రాష్ట్రపతి సలహాపై ప్రభుత్వం వైఖరికి నిరసనగా ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : ఇటీవల రైల్వే సిబ్బంది సమ్మె సందర్భంగా హింస, విధ్వంసక చర్యలతో సంబంధంలేని ఉద్యోగుల సందరినీ సర్వస్వం విచ్ఛిత్తి లేకుండా తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోవాలని రాష్ట్రపతి ఇచ్చిన సలహాపై ప్రభుత్వ సమాధానాన్ని పొందడానికి విఫలప్రయత్నం చేసిన మీదట ఈ వేళ లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు దాదాపు యావన్మంది ఒకగంట గంద్రగోళం అనంతరం సభ నుంచి నిష్క్రమించారు.

సభను విడిచివెళ్లే ముందు పలువురు ప్రతిపక్ష సభ్యులు దారికి అడ్డంగా నిల్చుని, రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ ప్రశ్న లకు చేరుగా సమాధానం చెప్పకుండా ఆయన దాటవేస్తున్నారని వారు అన్నారు.

రాష్ట్రపతి పి. టి. ఐ. కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తమకు అమరమైన భాగాలను మాత్రమే రైల్వే మంత్రి ఉటంకిస్తున్నారని వారు ఆరోపిస్తూ, రాష్ట్రపతి సలహాను ధిక్కరించి ప్రభుత్వం రాజ్యాధినేతను అవమానిస్తున్నదని అన్నారు.

సభాపతి శ్రీ ఢిల్లాన్ రైల్వేమంత్రి తమకు అందజేసిన ఇంటర్వ్యూ నకలును, ఇంతకు మునుపు సభలో రైల్వే మంత్రి చేసిన ప్రకటనను స్వయంగా చదివి వినిపించి, "రెంటికీ తేడా ఉన్నది"ని అన్నారు.

ఆ ఇంటర్వ్యూనుంచి శ్రీ మిశ్రా ఉటంకించిన భాగంలో ఇలా ఉన్నది : రైల్వే మంత్రిని నేను (రాష్ట్రపతి (శ్రీ వి. వి. గిరి) 17 సార్లు తేదీన కలుసుకున్నాను. విధ్వంసక, హింసాయుత చర్యలు జరిపారన్న ఆరోపణలుకలిగిన ఉద్యోగులనందరినీ తిరిగి ఉద్యోగాలలో చేర్చుకునే విషయమై మేము ఫలప్రదమైన చర్చలు జరిపాము. అందరికీ సంతృప్తికరమైన విధంగా త్వరలోనే దీనిని పరిష్కరించడం జరుగుతుందని ఆయన నాకు హామీ ఇచ్చారు. ఈ కృషిలో అన్ని పార్టీల సమైక్యం కావాలని నేను కోరుతున్నాను. న్యాయం చేయడంలో జాప్యం జరుగదని నేను విశ్వసిస్తున్నాను."

"వ్యక్తిగతంగా కొందరు రైల్వే ఉద్యోగుల కేసులను సానుభూతితో పరిశీలించడం జరుగుతుందని నేను రాష్ట్రపతికి హామీ ఇచ్చాను" అని కూడా శ్రీ మిశ్రా అన్నారు.

నిన్న సభాపతి ఇచ్చిన ఆదేశాన్ని అనుసరించి శ్రీ మిశ్రా తమ ప్రకటన చదివి వినిపించిన అనంతరం ప్రతిపక్ష సభ్యులు ఆ సమస్యను నిర్దాక్షిణ్యంగా పట్టి వల్లార్చారు.

నిన్న ఈ విషయాన్ని ప్రస్తావించిన సి. పి. ఐ. నాయకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా, పి. టి. ఐ. ఇంటర్వ్యూలో పేర్కొనబడిన విధంగా రాష్ట్రపతి ఇచ్చిన సలహాకు ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని కోరారు.

ధృవపరచబడిన ఆ ఇంటర్వ్యూ నకలు నుంచి శ్రీ మిశ్రా చేసిన ప్రకటన నుంచి కొన్ని భాగాలను సభాపతి ఒక దశలో సభవారికి చదివి వినిపిస్తూ ఇలా అన్నారు : హింస విధ్వంసక చర్యలతో సంబంధంలేని వారినందరినీ ఎలాంటి మినహాయింపులతో నిమిత్తం పరిగణింపు లేకుండా తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవాలని రాష్ట్రపతి సలహా ఇచ్చినట్లుగా కనిపిస్తోంది. ప్రతివారికీ సంతృప్తికరమైన విధంగా త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని మీరు శ్రీ మిశ్రా ఇచ్చిన హామీ ఉన్నది.

ఈ విషయమై మరొక ప్రకటన చేయవలసిందని సభాపతి రైల్వే మంత్రిని ఆదేశించిన అనంతరం సభలో గంద్రగోళం అంతమైంది.

ప్రతిపక్ష సభ్యులు యావన్మంది సభనుంచి నిష్క్రమించడం కోపోద్రిక్తులైన ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెసు సభ్యుల పరస్పరం కేకలు వేసుకోవడంతో దాదాపు ఒక గంటసేపు సభాకార్యకలాపాలు ఆగిపోవడం జరిగిన మీదట ఇలా ఆపుతే ఈ సభ అనవసరమవుతుంది అని సభాపతి వ్యాఖ్యానించారు.

నర్మదా నది వరద భీభత్సం తగ్గుముఖం

భోపాల్, ఆగస్టు 20 : నిన్నటి నుంచి భయంకరంగా పెరుగుతూవచ్చిన నర్మదానది నీటిమట్టం మధ్యప్రదేశ్‌లో చాలాచోట్ల ఒకస్థాయికివచ్చి ఆగినట్లు తెలియవచ్చింది.

హోషంగాబాద్ పట్టణంలోని పెక్కు ప్రాంతాలలోకి వరదనీరు ప్రవేశించినందున రెండువేల మందికిపైగా పట్టణ ప్రజలను సమీపగ్రామాలలోని పెక్కువందల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. పెట్వాసది నీటిమట్టం తగ్గుతున్నది.

భోపాల్‌తో సంబంధాలు బంద్

భారీవర్షాల ఫలితంగా నేడు (రెండవరోజు) కూడా భోపాల్‌కు రోడ్డు మార్గాలన్నీ బందయిపోయాయి.

ఆకాశం మేఘావృతమై వున్నప్పటికీ నేటి ఉదయం భోపాల్‌లో వర్షాలు తగ్గాయి.

న్యూఢిల్లీ నేడు (2వ రోజు)కూడా మూత పడివున్నాయి. నేటి ఉదయం ఒక యిల్లు కూలిపోగా ఒకబిడ్డ మరణించింది. పోలీసులు రెండువేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే కృషిలో యిద్దరు టపుస్‌ఇన్‌స్పెక్టర్లు ఒకపోలీసు కానిస్టేబులు నీటిలో కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడగా వారిని రక్షించడం జరిగింది.

జబల్పూర్ పరిస్థితి

వానలవల్ల, నర్మదానది దాని ఉపనదుల వరదలవల్ల విచ్ఛిన్నమైన జబల్పూర్‌లో రోడ్ సంబంధాలను నిన్నరాత్రి పాక్షికంగా పునరుద్ధరించడం జరిగిందని నేడు జబల్పూర్‌లో తెలియజేయబడింది. జబల్పూర్—నాగ పూర్ జాతీయ రహదారి తెరవబడేవున్నప్పటికీ, తనిఖీ కోసం, చిన్న మరమ్మత్తులకోసం రాకపోకలను నిలిపివేయడం జరిగిందని అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

నర్మదానది వరదనీరు బ్రోచ్‌పట్టణం పల్లపుప్రాంతాల్లోకి నేటి ఉదయం నుంచి వస్తున్నది. పట్టణంలో నది నీటిమట్టం ప్రమాదస్థాయికన్నా ఒక మీటరు హెచ్చువున్నది. గంటకు 15 సెంటీమీటర్లవంతున నీటిమట్టం పెరుగుతున్నది.

—:o:—

తమిళనాడులో థియేటర్ల మూసివేత ఉద్యమం విరమణ

మద్రాసు, ఆగస్టు 20 : తమిళనాడు ప్రభుత్వం సినీమా ప్రదర్శనలపై విధించిన పన్నును హెచ్చించినందుకు నిరసనగా రాష్ట్రంలోని సినీమా థియేటర్ల మూసివేత ఉద్యమాన్ని నిరవధికంగా వాయిదా వేశారు. ఈ ఉద్యమం ఐదు రోజులు సాగింది. ఎగ్జిబిటర్లు, పంపిణీదారులు నిన్న శుక్రవారం సమావేశమై ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు దక్షిణ భారత ఫిల్మ్ వాణిజ్య మండలి తెలియజేసింది.

దేశీయ వైద్య విధానాలలో పరిశోధనలకు పెద్ద సంస్థ

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, ఆగస్టు 20 : ఆయుర్వేద, యునాని తదితర భారతీయ వైద్య విధానాలలో పరిశోధనలు జరిపితే సమర్థవంతమైన పెక్కు వ్యాధి చికిత్సా విధానాలు నేర్చుకోవడానికి అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కదానికి ఒక పెద్దతరహా సంస్థను నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

భారతీయ వైద్యశాఖ అనుసరిస్తున్న విధానంలో సమగ్రమైన పరివర్తన తేవడం అవసరమున్న దృష్ట్యా కొత్త అనుపత్రులు మెడికోలేజీలు పరిశోధనకు సౌకర్యాలు కల్పించాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది.

గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలను మెరుగుపరచే నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విస్తృతం చేయడానికి వాటి స్థానం పెంచడానికి ఈ సంవత్సరం ఒక కోటి రూపాయలు కేటాయించింది.

రాష్ట్రంలో ప్రస్తుతం 415 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. కనీస అవసరాల కార్యక్రమం కింద అందుబాటు పంచవర్ష ప్రణాళికలో 81 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 30 పడకల గల ఆసుపత్రులుగా వాటి స్థాయిని పెంచడానికి ప్రభుత్వం సంకల్పించింది.

కుష్ఠువ్యాధి నిరోధానికి ప్రభుత్వం ఈ సంవత్సరం రు. 8 లక్షలు కేటాయించింది.

రాష్ట్రంలో పోలియో వ్యాధి ప్రత్యేక సమస్యగా ఉన్నందువల్ల నల్లగొండ, ప్రకాశం జిల్లాలలో పలు భాగాలు ఈ వ్యాధికి గురయ్యాయి. నీరుమూలంగా వచ్చే ఈ వ్యాధి వల్ల మనుషులకు, పశువులకు వళకడు పక్షవాతం వచ్చి త్వరగా పరిణమించడం జరుగుతోంది. దీన్ని సమర్థవంతంగా పరిష్కరించడానికి ఆచరణాత్మకమయిన పథకాలను రూపొందించడానికి జాతీయ పౌష్టిక ఆహార సంస్థవంటి ముఖ్యమైన ప్రయోగశాలలంతా కలసి ఈ సంవత్సరం ఒక పదన్ను ఏర్పాటు చేస్తారు.

అదనపు వేతనాలు: నిర్బంధ డిపాజిట్ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : ఉద్యోగుల అదనపు వేతనాలను నిర్బంధంగా డిపాజిట్ చేయాలని ఉద్దేశించిన బిల్లును లోక్‌సభలో ప్రతిపాదించడానికి గల అవ్యక్తతను గురించి రెండు గంటలపైగా చర్చజరిపినమీదట బిల్లును సభలో ప్రతిపాదించారు.

ఈ బిల్లు రాష్ట్రాల అధికారాలను పరిమితమైనదనీ, దీనిపై వలన లబ్ధిదారులకు లోటార్జీజనరల్‌ను సభకు పిలిపించాలనీ ప్రతిపక్ష నాయకులు వాదించారు.

లటార్జీజనరల్‌ను పిలిపించాలని కోరుతూ జనసంఘ్ నాయకుడు శ్రీ ఎ. బి. వాజపేయీ ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు 108—34 వోట్లతో నిరాకరించారు. ఈ బిల్లుపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని తెలిసికోవాలని శ్రీ ఎన్. ఎం. జెనర్జీ (సి. పి. ఐ.) కోరారుకాని ఆ పని చేయవలసింది రాష్ట్రపతి అని ఉపహోం ఎతి శ్రీ స్వైల్ చెప్పారు.

బిల్లును ప్రతిపాదించడానికి సభవారు 116—40 వోట్ల తేడాతో సభవారు శ్రీ చవాన్‌కు అనుమతి ఇచ్చారు. ఈబిల్లును సభలో ప్రతిపాదించడం రాజ్యాంగ సమ్మతమే అని న్యాయశాఖామంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే చెప్పారు.

శాసనాలు చేయడంలో లోకసభకు గల అర్హతలకు తీర్పు అవసరంలేదని అధ్యక్షులు గట్టిగా చెప్పారు.

3 నెలలపాటు గుర్రపు పందాల నిషేధం వాయిదా

మద్రాసు, ఆగస్టు 20 : మద్రాసు రేస్ క్లబ్‌లోని గుర్రాల యజమానులు వ్యక్తం చేసిన న్యాయమైన సమస్యలు దృష్ట్యా, ఈ పందాల నిషేధాన్ని నవంబరు 1 నుంచి మరో మూడునెలలు వాయిదా వేసే విషయాన్ని సానుభూతితో ప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు శాసనసభలో చెప్పారు. అయితే నిర్ణీత వ్యవధి తరువాత ఏ కారణంపైనా గుర్రపు పందాలను పునరుద్ధరించడం జరగదని ఆయన స్పష్టం చేశారు.

74—75 మొదటి ఆరుబంధ అంటే వాటిపై చర్చకు ముఖ్యమంత్రి జవాబిస్తూ పై విషయం తెలిపారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : డాక్టరు లోక్‌నాథ్ భట్టావార్చు, ప్రసిద్ధ రచయిత సాంస్కృతిక కార్యక్రమాలలోని ఆరేడు వారాలపాటు యుగోస్లావియా, బెల్జియం, ఫ్రాన్సు, రుమేనియాలలో పర్యటనకు బయలుదేరి వెళ్లారు.

గ్రామీణ పేదలకు డాక్టర్ల సేవ: మంత్రి రాజమల్లు ఉద్బోధ

కాకినాడ, ఆగస్టు 20: రంగరాయ వైద్య కళాశాలను ఏర్పాటు చేసిన వైద్య విద్యా సంఘం (రిజిస్టర్డు) 6.4 లక్షల రూపాయల ఖర్చుతో కొత్తగా నిర్మించిన ఆడిటోరియంను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ ఎస్. వి. ఆర్. స్వామి (డి. ఎం. ఎస్) రాలేక పోయినందున జిల్లాకలెక్టర్ శ్రీ సి. ఎస్. రంగాచారి సభకు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరరావు ప్రధాన అతిథిని, యితరులను వేదికపై ఆహ్వానించారు.

నిర్వాహకమండలి అధ్యక్షుడు డాక్టర్ పి. వి. ఎస్. రాజు స్వాగతం పలుకుతూ, 1958లో ఈ వైద్యకళాశాల ఎలా ప్రారంభించబడిందో వివరించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి వైద్య విద్యాసంఘం అరవై లక్షం రూపాయలు యిచ్చిందని ఆయన అన్నారు అడ్మిషన్ల సంఖ్యను 150 నుంచి వందకు తగ్గించవలసిన, అలాగిస్తే సంస్థకు భారీగా నష్టం వస్తుందని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాలేజిని పోస్టుగ్రాడ్యుయేట్ విద్యాసంస్థగా మార్చి కార్డియాలజీ, న్యూరోసర్జరీ మొదలయిన కొత్త స్పెషల్‌లు ప్రారంభించడానికి యిచ్చింది కలుగుతుందని ఆయన అన్నారు.

మంత్రి శ్రీ రాజమల్లు ప్రసంగిస్తూ, ప్రభుత్వ ఉద్యోగులపైనే పూర్తిగా ఆధారపడకుండా గ్రామీణ వైద్య పట్టభద్రులను కలిగియుండాలని అన్నారు. విద్యార్థికి లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం ఖర్చు పెడుతున్నదని, అంత ఖర్చు వారిని విదేశాలకు పంపేయడానికా కాదని ఆయన పేర్కొన్నారు.

గ్రామాలలో ఆసుపత్రుల ఏర్పాటుకు బ్యాంకులు యిచ్చే సరుపాలాను వినియోగించుకుని డాక్టర్లు గ్రామాలకు వెళ్లాలని సేవ ప్రజలకు సేవ చేయాలని ఆయన ఉద్బోధించారు.

నిర్వాహక మండలి ఉపాధ్యక్షుడు శ్రీ ఏ. వీరాశాస్త్రి వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

ముఖ్యమంత్రి

హైదరాబాద్, ఆగస్టు 20 : ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు రేపు సాయంత్రం యిక్కడి నుండి మద్రాసుఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి ఒంగోలు వెడతారు. 22వ తేదీ రాత్రి ఒంగోలునుండి సత్కారు ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి 23వ తేదీ ఉదయం మద్రాసు చేరతారు. అదేరోజు సాయంత్రం అక్కడ నుండి విమానంలో బయలుదేరి న్యూఢిల్లీ వెడతారు.

సిమెంటు వినియోగంపై ఏడాదిపాటు నిషేధం: వసతి గృహాల మినహాయింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు రెంటిలోను రోడ్డు, ఆత్యవసరంకాని భవనాల నిర్మాణాలకు సిమెంటు ఒక ఏడాదిపాటు వినియోగించరాదని ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఈ నిర్మాణ కార్యక్రమాలకు ఏమేమంటు వినియోగంపై ఒక ఏడాదిపాటు పూర్తి నిషేధాన్ని విధించారు. అయితే నివాస భవనాలకు ఈ నిషేధం వర్తించదు. కాని ప్రారంభంకాని, లేదా పునాది మించి నిర్మాణం జరుగని కార్యాలయ భవనాలు, థియేటర్లు, సినీమాహాల్స్, లాడ్జింగ్‌లు, హోటళ్ళు, దుకాణాలకు ఈ నిషేధం వర్తిస్తుంది.

కంచెలు వేయడానికి నిర్మించే స్తంభాలు, మోరీగోడల నిర్మాణాన్ని, ఇళ్ళయందు స్థలాలను కాంక్రీట్‌చేయడాన్ని నిరుత్సాహపరచాలని నేడు విడుదల చేసిన అధికార ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నిషేధంలో, ఆదర్శప్రాయంగా ఉండవలసిందని కేంద్ర రాష్ట్రప్రభుత్వాల సంస్థలకు విజ్ఞప్తిచేశారు.

10 తులాల బంగారం పరిమితిగా నిర్ణయం: మంత్రి సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : వివాహాలు అయిన భార్యాభర్తలు, విధవలు, లేదా విడాకుల, పిందిన భార్యాభర్తల సమితులకు బంగారం లేదా బంగారు ఆభరణాలకు, పంచి పుచ్చుకోవడానికి, అవకాశమున్నదనే కారణాన్ని అయిదు తులాలకు, మించి పుచ్చుకోవడాన్ని నిర్బంధ నియంత్రణ చేయవచ్చని సూచించడానికి వచ్చిన పెక్కు సూచనల్లో ఒకటని, ప్రణాళికా శాఖ సహాయ మంత్రి ఈ సూచన చేశారని, నేడు రాజ్యసభలో తెలియజేయబడింది.

—:o:—

మద్రాసు, ఆగస్టు 20 : ప్రయివేటు సంస్థలు జరిపిన ప్రమాణాలలేని అనేక మెడికల్ కాలేజీలు స్థాపించకుండా చట్టం చేయాలని కేంద్రాన్నికోరుతూ తమిళనాడు శాసనసభ తీర్మానించింది.

శ్రీ ఫక్రుద్దీన్‌కు 80.2 శాతం వోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : రాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలో పోలయిన వోట్లు9,54,780 లందులో 80.2 శాతం వోట్లు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌కు 19.8 శాతం ఆయన ప్రత్యర్థి ఎనిమిది ప్రతిపక్షాల ప్రతినిధి శ్రీ త్రిదిబ్ కుమార్ చౌధురికి వచ్చాయి.

వోట్ల సంఖ్యలో చెప్పాలంటే శ్రీ ఫక్రుద్దీన్‌కు 7,65,587 వోట్లు రాగా ఆయన ప్రత్యర్థికి 1,89,196 వోట్లు వచ్చాయి.

ఇద్దరు ప్రజాసమితి ఎం. పీ. లు కాంగ్రెస్‌లో చేరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : కాంగ్రెసుపార్లమెంటరీపార్టీ నేడు లోక్‌సభలో తెలంగాణా ప్రజాసమితికి చెందిన యిద్దరు సభ్యులు శ్రీయుతులు ఎన్. టి. గిరి, ఎం సత్యనారాయణరావులు పార్టీలో చేర్చుకున్నది.

దీనితో పార్టీ బలం 361 కి పెరిగింది. లోకసభ మొత్తం సభ్యులసంఖ్య 524.

(మిగతా 2వ పేజీలో)



గేదె పోయినది

మాభిజాతిపడ్డ, రింగుకొమ్ములు, 5 సం.లు తోకచివర తెలుపు. ఈతకు వచ్చింది. సుమారు 2 వేలు ఖరీదు చేస్తుంది. ఈ గేదెను లేదా 18—8—74న రాత్రి దొంగలు తోలుకు వెళ్ళినారు. ఎవరైనా కనుగొన్నచోట తెలియ చర్చిన తగిన బహుమతి యివ్వబడును. కందాడ బచ్చిధారావ్యులు (భూతవైద్యులు), వెల్దిపాడు (పోస్టు) గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా.

భూమి అమ్మబడును

సత్తుపల్లి దగ్గర (ముఖ్యమంత్రి గారి నియోజక వర్గం) 40 ఎకరములు ఒకటే స్థలం— ఆర్. టి. సి. బస్సు, వాగు, సంపు, 5 సంవత్సరముల మామిడి చెట్లు 400—15 ఎకరములు నరి సాగు కలవు.

వ్రాయండి: మేనేజర్
గంధం హౌస్, విజయవాడ—10.

ఎస్. కె. బి. ఆర్. కాలేజి
అమలాపురం.

ఇంగ్లీషు, బాటనీ, జువాలజీ, పొలిటిక్సు, కామర్సులలో జూనియర్ లెక్చరర్లు కావలెను.

అర్హతలు: మొదటి లేక రెండవ తరగతి పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ 50% మార్కులకు తక్కువ లేకుండా. కామర్సులో లెక్చరర్లు ఎం కామ్‌లో బాటు లా డిగ్రీ వున్నయెడల ప్రాధాన్యత చూపబడును. బోధనా భాష: తెలుగు.

దరకాస్తులు ఈ క్రింది సంతకపుదారునికి 7 సెప్టెంబర్ 1974 బుధవారం సా. 5 గంటలలోగా అందవలెను. దరకాస్తు కాపీలను రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారికి మరియు జిల్లా విద్యాశాఖాధికారి, తూర్పు గోదావరి, కాకినాడ, వారికి పంపవలెను. ఈ విషయము దరఖాస్తులో తప్పక ఎర్పవలెను. అర్హతలు గల అభ్యర్థులుమాత్రమే పాలక సంఘము యెదుటకు 15.9.1974 ఆదివారం ఉదయం 10 గంటలకు తమ స్వంత ఖర్చులతో ఒరిజినల్ డాక్యుమెంట్లతో కళాశాల ఆవరణలో ఇంటర్వ్యూనకు హాజరు కావలెను. ప్రత్యేకంగా ఇంటర్వ్యూ కార్డులు పంపబడవు.

ఎం. సుబ్బారావు,
కరస్పాండెంట
అమలాపురం, తేది. 15—8—1974

కాకినాడ మునిసిపాలిటీ
Rc El. 6301/59 Dt 9-8-74
నోటిఫికేషన్

భాస్కర్‌నగర్ కాలనీకి ఆనుకుని టి.ఎస్. నెం 18/1 బ్లాకు 5, వార్డు 2 లో ఎల్. ఐ.జి.హౌస్. స్కీము క్రింద నిర్మించిన 7 భవనములలోనూ మిగిలియున్న 2 భవనములు అలాట్ చేయుట కొరకు మునిసిపల్ ట్రెషరీలో రు. 5—00 లను 20.9.74 తేదీ వరకు చెల్లించి పొందినట్టి నిర్ణీత దరకాస్తులను పూర్తి చేసి ఈ ఆఫీసుకు దాఖలు చేయవలసిందిగా కోరడమైనది.

1. ప్రతి యూనిటులోనూ 2 గదులు ఒక వరండా కలిగి యుండి సుమారు 2400 (ఇరవై నాలుగు వందలు) చదరపు అడుగుల స్థలంతో ఇతర సౌకర్యములతో సహా నిర్మించబడినది.

2. ప్రతి యూనిటు యొక్క అమ్మకం ధర తాత్కాలికంగా రు. 16003 (పదహారువేల మూడు రూపాయలు) మాత్రంగా నిర్ణయించబడినది. పై అధికారులు లేదా మునిసిపాలిటీవే అమ్మకం ధర ఆమోదించేటప్పుడు లదనంగా మరికొంత మొత్తము చెల్లించుమని కోరినప్పుడు, ఆ విధంగా చెల్లించగలమని అలాట్మెంట్ వ్రాత పూర్వకంగా వ్రాసి యివ్వవలెను.

3. సెక్యూరిటీ డిపాజిట్టు, భవనం తాత్కాలిక ధరలో 20 శాతం రు. 3200 (రూపాయలు మూడువేల రెండువందలు మాత్రం)ను అలాట్మెంటు అయిన ఒక నెల రోజులలోగా చెల్లించవలెను.

4. రు. 824.17 (ఎనిమిది వందల ఎనిమిదై నాలుగు, పైసలు పదిహేడు మాత్రం) వంతున 30 (ముప్పయి) సంవత్సరములు చెల్లించవలెను.

5. ధరపాటు రు. 100 (ఒక వంద మాత్రం) మునిసిపల్ ట్రెషరీలో చెల్లించి చెలానును దరఖాస్తుకు జతపర్చవలెను.

6. దరకాస్తుదారుని సాలుపరి ఆదాయం రు. 7200 (ఏడు వేల రెండువందలరూపాయలు మాత్రం) కు మించియుండరాదు. మరియు తనను లేదా డబ్బు చెల్లించగల స్తోమత వున్నట్లు తెలుపుతూ తగినబుజువును దాఖలు పర్చవలెను.

7. ఒక భవనము మునిసిపల్ ఉద్యోగికి మరియొకటి పబ్లిక్‌కు కేటాయించబడును.

8. ఏ ప్రదేశంలో గాని తన పేర్నలేక తన భార్య పేర్న ఇళ్ళుగాని లేక ఇంటి స్థలము గాని కలిగి యుండిన యెడల ఈ పథకం క్రింద ఇళ్ళు అలాటుమెంటుపొందుటకు అర్హులు కారు.

9. సక్రమంగా లేని దరకాస్తు ఫారము మరియు అసంపూర్తి సమాచారము గల దరకాస్తులను నిరాకరించబడును.

10. దరకాస్తు ఫారం మీద కోర్టు ఫీజు స్టాంపు 1.00 (ఒకరూపాయి) విలువగలదానిని అంటించవలెను.

11. దరకాస్తు ఫారము, తదితర సమాచారము మునిసిపల్ ఆఫీసు నందు ఏ పని రోజులోనైనను సా. 3 నుండి 5 గంటల వరకు పొందవచ్చును. కావలసిన ఏ యితర సమాచారమునైనను వినాడ మున్సిపల్ ఆఫీసు పని వేళలలో తెలుసుకొనవచ్చును.

ఎం. ఎస్. నరసింహారావు,
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్

పార్టీలు చేసే ఎన్నికల ఖర్చును పరిమితంచేసే యోచనలేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : ఎన్నికల సమయంలో రాజకీయపక్షాల ఖర్చుపై పరిమితుల విధింపును గురించి ప్రభుత్వం ఆలోచించడం లేదని న్యాయశాఖామంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఎన్నికల సంఘం ఈ విషయంలో చేసిన సూచనలను ఒక ప్రత్యేక ఉపసంఘం వివరంగా పరిశీలించిందని, ఆచరణ రీత్యాగల చెక్కు, బుబ్బిందులదృష్ట్యా ఈ విషయంలో ఎన్నికల సంఘం సిఫార్సులను ఆమోదించడం సాధ్యంకాదన్న నిర్ణయానికి ఆ ఉపసంఘం వచ్చిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ అభిప్రాయంతో ఏకీభవించిందన్నారు.

వాడిన పాతరబ్బరు ఉపయోగం

న్యూఢిల్లీ, ఆగస్టు 20: ఉపయోగించిన రబ్బరును రబ్బరు వస్తువులను తిరిగి రబ్బరు వస్తువులుగా తయారు చేసే పద్ధతిని పూనాలోని జాతీయ రసాయన లేబరేటరీ వారు రూపొందించారు.

టైరులు, ట్యూబులు, రబ్బరు చెప్పులు, బ్యాటరీ కంటెయినరీలు, చెప్పుల అడుగు భాగాలు, బూటు మడమలకు ఈ రబ్బరు ఉపయోగిస్తారు.

సబ్సిలధర పెంచాలని ఉత్పత్తి దారుల విజ్ఞప్తి: ప్రభుత్వం పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : సబ్సిలధర పెంచాలన్న భారతసోప్స్, టాయిలెట్స్ ఉత్పత్తి దారుల సంఘం కోరికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. ప్రస్తుతం సబ్సిల ధరలు ఉత్పత్తి ధరకు తగినట్టుగాలేవనీ, అందువల్ల సూనెలకు హెచ్చుధరలనుబెట్టి తగినంతగా కొనడం సాధ్యంకావడంలేదని ఈ సంఘం తెలిపింది.

ప్రభుత్వరంగంలో రెండు యూనిట్లు—కర్నాటక ప్రభుత్వం క్రింద ఒకటి, కేరళ ప్రభుత్వం క్రింద మరొకటి—సబ్సిల ఉత్పత్తిని ఇప్పటికే ప్రారంభించాయని ప్రభుత్వం ఇచ్చిన జవాబులో పేర్కొన్నారు. ఏడాదికి 7200 టన్నుల టాయిలెట్ సబ్సిలతయారు చేయడానికి పంజాబ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు లైసెన్సు ఇచ్చినట్లు కూడా తెలిపారు.

మధురైలో రేడియో స్టేషన్: కేంద్రం తిరస్కృతి

మద్రాసు, ఆగస్టు 20 : మధురైలో రేడియో స్టేషన్ నెలకొల్పడానికి ఆర్థిక క్లిష్టత వలన సాధ్యపడదని తమిళనాడు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్రం తిరస్కరించినట్లు అయినా దీని సాధనకు ప్రయత్నం జరుగుతూనే ఉంటుందని సమాచార శాఖా మంత్రి శ్రీ నటరాజన్ శాసనసభలో ప్రకటించారు.

అనంతనాగ్ వద్ద విద్యార్థుల అల్లర్లు: పోలీసుల లాఠీఛార్జి

శ్రీనగర్, ఆగస్టు 20 : ఇక్కడకు 54 కిలోమీటర్ల దూరంలోని అనంత్‌నాగ్ టౌన్‌లో నిన్న పెక్ అబ్దుల్లా ఒకకార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదారిన వెళ్లిన కొద్ది సేపటికి అల్లర్లకుపాల్పడిన విద్యార్థి సమూహాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించి, లాఠీ చార్జీ చేశారు.

ఈ విద్యార్థులలో చాలామంది ఖానాబల్ వద్దగల ప్రభుత్వ కళాశాలకు చెందినవారు. మీనరైజు మవులానా ఫరూక్ నాయకత్వంలోని ఆవామీ కార్యాచరణ సంఘం మద్దతుదారులుగా చెప్పబడుతున్న కొంత మంది రాజకీయ కార్యకర్తలు కూడా వీరిలో కలరు.

"ఎద్దనం వర్ధిల్లాలి", "కాశ్మీర్ భవితవ్యాన్ని మేమే నిర్ణయిస్తాము" అని వారు నినాదాలు చేశారు. "షెక్ వెనక్కుపో" అని కూడా వారిలో కొందరు కేకలు పెట్టారు.

విద్యార్థులు జాతి వ్యతిరేక నినాదాలు కూడా చేశారు. రాళ్ళు రువ్వికొన్ని బస్సులను ధ్వంసం చేశారు.

షేక్ అబ్దుల్లా కారు ఆదారిన వెళ్ళగానే ప్రదర్శకులు దవ్వరువ్య చర్యలకు పాల్పడ్డారు.

పోలీసులపై రాళ్ళు రువ్వి పారిపోయి బయలుదేరడానికి ప్రయత్నించారు.

అప్పుడు సంభవించిన సంఘర్షణలో సుమారు 40 మంది పోలీసు సిబ్బంది, పలువురు విద్యార్థులు గాయపడ్డారు.

కొందరు విద్యార్థులను పోలీసులు నిర్బంధించారనీ, పరిస్థితి ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నదనీ అధికార వర్గాలవారు తెల్పారు.

ఫోర్జరీ సర్టిఫికేట్ల సృష్టి: పాఠశాల అధిపతి అరెస్టు

కలకత్తా, ఆగస్టు 20 : మార్కుల షీట్లను పోర్జరీ చేసినందుకు దొంగసర్టిఫికేట్లను తయారుచేసినందుకు ఒకకన్టరాపాటశాల యజమానిని, పాటశాలలో పనిచేసే అయిదుగురు ఉద్యోగులను పోలీసులు మొన్న అరెస్టు చేశారు.

కలకత్తాలో అనేక చోట్ల పెద్దసంఖ్యలో దొంగసంతకాలతో ఎస్. ఎస్. ఎల్. సి. సర్టిఫికేట్లు పట్టుబడిన తరువాత ఈ పాటశాలపై దాడి జరిపి వారిని అరెస్టు చేసినట్లు పోలీసు కమిషనర్ నిలేశ్‌కులకు తెలిపారు.

ఈ సర్టిఫికేట్లను నిందితులు 50 నుండి 150 రూపాయల వరకు తీసుకుని విక్రయిస్తున్నట్లు, ఈ సర్టిఫికేట్లు కావాలనికోరుతూ పలువురు వ్రాసినలేఖలు కూడా ఆ పాటశాలలో దొరికాయని పోలీసు కమిషనర్ తెలిపారు.

—:o:—

జోర్డాన్ నుంచి సేనల ఉపసంహరణకు ఇజ్రేల్ తిరస్కృతి

యెరూసలేం, ఆగస్టు 20 : జోర్డాన్ లోయ పశ్చిమభాగం పొడవునా ఇజ్రేల్ సేనలను ఉపసంహరించుకోవాలని జోర్డాన్ చేసిన విజ్ఞప్తిని ఇజ్రేల్ తిరస్కరించింది.

'జోర్డాన్‌తో శాంతియుత పరిష్కారానికి కృషిచేయడానికి ఇజ్రేల్ సిద్ధంగా వున్నదని, కాని జోర్డాన్‌నదిపొడవునా సేనలను ఉపసంహరించుకోవాలన్న సూచనను తిరస్కరిస్తున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరన్నారు.

జోర్డాన్‌రాజు హుస్సేన్ అమెరికాలో జరిపిన పర్యటనానంతరం వెలువడిన అమెరికా—జోర్డాన్ సంయుక్త ప్రకటనపై ఆ ప్రతినిధి వ్యాఖ్యానించారు.

—:o:—

గుజరాత్ పోలీసు శాఖపై దరాప్తు: రాష్ట్రపతికి జర్నలిస్టుల విజ్ఞప్తి

అహ్మదాబాద్, ఆగస్టు 20 : గుజరాత్‌లో పోలీసుశాఖ కార్యకలాపాలపై ఉన్నతాధికార సంఘంచే విచారణ జరిపించాలని గుజరాత్ జర్నలిస్టుల సంఘం రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసింది.

పోలీసుల అత్యాచారాలపై విచారణ జరపాలన్నకోర్కెకు మద్దతుగా జర్నలిస్టులు రిలే నిరాహారదీక్షలు జరుపాలని కూడ రాష్ట్ర జర్నలిస్టుల సంఘం సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. ఈ నిరాహారదీక్షలు ఆగస్టు 26 న ప్రారంభమవుతాయి.

—:o:—

బొమ్మ తీసుకోండి: ఫ్రేము ఇవ్వండి

బర్లింగ్‌టన్, నార్త్ కరోలినా, ఆగస్టు 20 : బర్లింగ్టన్, పోస్ట్‌మాస్టర్ ఈ మధ్యను స్థానిక వార్తాపత్రికలో కింది అడ్వర్‌టైజుమెంట్ వేశారు.

తపాలా ఆఫీసు వరండాలుంచి నిక్సన్ పోటోను తొలగించిన వ్యక్తి, దయచేసి ఫ్రేమ్‌ను ఇచ్చివేయ గోరుతున్నాను. బొమ్మను మాత్రం వారు వుంచుకొనవచ్చు."

పశ్చిమ బెంగాల్‌లో తుఫాన్ భీభత్సం: వందల ఇళ్లు నేలమట్టం: ఆరుగురు వ్యక్తుల మృతి

కలకత్తా, ఆగస్టు 20: మొన్న పశ్చిమ బెంగాల్ కోస్తా జిల్లాలకు తగిలిన పెను తుఫాన్‌వల్ల ఆరుగురు వ్యక్తులు మరణించారని 20 మందికి పైగా గాయపడ్డారని, కొన్ని వందల ఇళ్లు పడిపోయాయనీ అధికారిక సమాచారాన్ని బట్టి తెలియవచ్చింది. ఈ చనిపోయిన ఆరుగురిలో ఇద్దరు 24 పరగణాలకు, ఒకరు హుగ్లీ జిల్లాకు చెందినవారు. అన్ని జిల్లాలలోకి నిండ్ల పూర్ జిల్లా బాగా దెబ్బతిన్నది. తుఫాన్‌కు తోడు భారీ వరం కూడా పడటంతో అన్ని నదులు వెల్లువలైనాయి. కంటై కోస్తా ప్రాంతంలో అనేక ఇళ్లు నేలమట్టమైనాయి. ఒక వ్యక్తి మరణించాడు. డజనుమంది గాయపడ్డారు. మిద్నపూరు పట్టణంలో కూడా కొన్ని వందల ఇళ్లు, అనేక చెట్లు పడిపోయాయి. 40 వేల హెక్టార్ల వంట భూమి జలమయమై ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారి అన్నారు.

మిద్న పూరులోనూ, 24 పరగణాలలోని సాగర్ దీవులలోను టెలిఫోన్ సంబంధాలు విచ్ఛిన్నమైనాయి. సందేశ్‌ఖాళీ ప్రాంతంలో 24 గ్రామాలు నీట మునిగాయి. 40 ఇళ్లు ధ్వంసమైనాయి. మరో 150 ఇళ్లు కొంత వరకు పాడయాయి.

—:o:—

వంటగ్యాస్ కొరత ఎదుర్కొనే చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : ముడి చమురు దిగుమతి తగ్గింపు వల్ల గృహోపయోగానికి బర్మాషెల్ నుంచి తక్కువ గ్యాస్ సరఫరా కాగలదని, పెట్రోలియమ్, రసాయనాల మంత్రిత్వశాఖ మంత్రి శ్రీ సిసాబ్‌ఖాన్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

నెలకు 2400 టన్నుల గ్యాసు కొరత ఏర్పడగలదని, భావించబడుతున్నదని, ఇతర కంపెనీల నుంచి, వనరులనుంచి గ్యాస్ సంపాదించి పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తున్నదని ఆయన వివరించారు. అయినప్పటికీ 1100 టన్నుల మేరకు కొరత ఉండిపోతుందని, కిరోసిన్ సరఫరా పెంచడం ద్వారా ఈ కొరతను ఎదుర్కొనడానికి సంకల్పించామని ఆయన తెలిపారు.

—:o:—

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : ఏప్రిల్ ఒకటి నుంచి చెల్లించవలసిన డి. ఏ. పై నేతనాన్ని ఆర్డినెన్సు నుంచి విడుదలించడానికి ప్రభుత్వం సంకల్పించినట్లు లోక్‌సభలో ప్రకటించారు.

ద్రవ్యోల్బణం అదుపునకే కొత్తపన్నులు: చవాన్ సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 20: లార్డిక వ్యవస్థ పెరుగుదల రేటును దెబ్బ తియ్యకుండా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి తాము ప్రతిపాదించిన అనుబంధ పన్నులే ఏకైక మార్గమని ఆర్థికమంత్రి శ్రీ చవాన్ నిన్న లోక్‌సభలో పేర్కొన్నారు.

కొత్త పన్నులు పొందుపరచబడిన రెండవ ఫైనాన్స్ బిల్లు ప్రభను పటనం పై లోక్‌సభ చర్చను ముగిస్తూ, రోటుదారీ ద్రవ్య విధానాన్ని పెంచడం లేదా అభివృద్ధి రేటును ఎండడానికి పన్నులను పెంచడం అనే రెండు పద్ధతుల్లో ఏది అనుసరించాలన్న ప్రశ్న ఉదయించగా అదనపు పనరుల సమీకరణనే తాము ఎంచుకున్నామని శ్రీ చవాన్ తెలిపారు.

తక్కువ ప్రాధాన్యం గల ఖర్చును తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, కాగ అభివృద్ధికి ఉపకరించే ఖర్చును బాగా తగ్గించేస్తే పెరుగుదల, ఉపాధి కల్పన దెబ్బ తింటాయని ఆయన వివరించారు.

ప్రభుత్వ పటనానికి సభ ఆమోదం తెలిపి, కొత్త పన్నులను సూత్రప్రాయంగా ఆమోదించింది.

ద్రవ్యోల్బణాన్ని గురించి మధన పడుతున్న వారందరూ పన్నుల సు సమర్థించాలని శ్రీ చవాన్ అన్నారు.

విలాస వస్తువులను ఈ సారి పెంచట్లేదన్న విమర్శను గురించి ప్రస్తావిస్తూ పేదలం అయిదు మ సాల క్రిందట వాటిలో పెట్టింటి పై పన్ను విధింపు జరిగిందని ఆయన చెప్పారు. ప్రస్తుత ప్రతిపాదనల్లో కూడా అతి నాణ్యమైన వస్త్రాలు, సిగరెట్‌వంటి విలాస వస్తువుల పైనే అత్యధిక భారం పడిందని ఆయన అన్నారు.

ఎక్సైజు సుంకాలు వినియోగదారు పై పడతాయని ద్రవ్యోల్బణానికి దారి తీస్తాయన్న విమర్శ గురించి ప్రస్తావిస్తూ, కొన్ని సుంకాలు అధికదాయ వర్గాల పై పడితే తమకేమీ బాధ లేదని కాని పెక్కు సహాయక సుంకాలను ఉత్పత్తిదారులు, చెల్లిస్తారని తాము భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఎక్సైజు సుంకాల ప్రభావం జనసామాన్యం వాడుకునే వస్తువులపై పడదని విద్యార్థులకు యిబ్బంది కలగని రీతిన కాగితంపై సుంకం రూపొందించబడిందని ఆయన వివరించారు.

గుప్తధనం సంపాదకు, గుప్తధనం ఆదాయానికి తేడా వున్నదని, నోట్ల చెలామణి రద్దు ప్రస్తుతం వున్న గుప్తధనం సంపాదను ప్రభావితం చేయవచ్చును గాని భవిష్యత్తులో వచ్చే గుప్తధనం ఆదాయాన్ని ప్రభావితం చేయబోదని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

భవిష్యత్తులో వచ్చే గుప్తధనం ఆదాయాన్ని అదుపు చేయడానికి చట్ట రీత్యా తదితర విధాలుగా ప్రభుత్వం వివిధ చర్యలు తైకొన్నదని, పన్నుల ఎగవేతను వివిధ మార్గాలలో ఎదుర్కొని సంఘ వ్యతిరేక శక్తుల హృదయాల్లో భయం కలిగించిందని ఆర్థిక మంత్రి వివరించారు.

విలువ తక్కువగా చూపబడిన ఆస్తులను స్వాధీనం చేసుకొనడానికి చేయబడిన శాసనం గుప్తధనం విషయంలో నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలన్న ప్రభుత్వ కృతనిశ్చయాన్ని వెల్లడిస్తున్నదని ఆయన అన్నారు.

కొత్త పన్నులు, మూడు ఆర్డినెన్సులు తమంత తాముగా ఆర్థిక వ్యవస్థను మసిరం చేయకపోయినప్పటికీ, అవి ప్రభావ అత్యవసర చర్యలని శ్రీ చవాన్ చెప్పారు.

ఉత్పత్తిని పెంచడంకోసం ప్రభుత్వం ఎరువులను దిగుమతి చేస్తున్నదని, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయడం కోసం ఆహార ధాన్యాలను దిగుమతి చేస్తున్నదని ఆయన వివరించారు. నిరాశావాదానికి తావు లేదని ఆయన ఉద్ఘాటించారు.

—:o:—

ఆపరేషన్ ద్వారా యువకుడు యువతిగా మార్పు

బెంగుళూరు, ఆగస్టు 20 : 20 సంవత్సరాల వయస్సుగల యువకునిలో లైంగికమైన మార్పులు అనువుగా ఒక ఆపరేషన్ స్త్రీనిక డాక్టర్, విక్టోరియా ఆసుపత్రిలో సర్జరీ విభాగం అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సి. విటల్ జయప్రదంగా చేశారు. కర్నాటక రాష్ట్రం మొత్తంమీద ఈ రకమైన ఆపరేషన్‌లలో ఇదే ప్రథమం అంటున్నారు.

ఈ ఆపరేషన్ రెండు దశలలో జరుగుతుంది. మొదటిది మొన్న జరిగింది. దీనిలో యువకుని లైంగిక భాగాలను తీసివేస్తారు. రెండవది నెలలోజులలో జరగాలి. అప్పుడు యువతికి అనువైన లైంగిక భాగాలను సర్దడాటు చేస్తారు.

ఈ యువకుడు పాట్నా వాస్తవ్యుడు. డ్యాన్స్‌మాస్టరు. ఈతని తల్లిదండ్రులు పదిమంది సంతానంలోను ఈతడు చివ్వవాడు. వీరిది పాంపర్యంగా సృష్టికారుల కుటుంబపుట. ఈ యువకుడు చిన్నతనంనుంచి ఆడంగి లక్షణాలు, (పవర్తన పెరిగినవాడు. యువతిగా మార్పును అభిలషిస్తున్నట్టు తెలియజేశాడట.

—:o:—

బంగ్లాదేశ్‌కు 1 కోటి డాలర్ల విరాళం

అమ్మాన్, ఆగస్టు 20 : బంగ్లాదేశ్‌లో వరద బాధితుల సహాయార్థం సౌదీ అరేబియా రాజు నూరులక్షల డాలర్ల విరాళంగా అందజేశారు.

పెండిచెర్రి, ఆగస్టు 20 : స్థానికఆంగ్లో—ఫ్రెంచి జువలి మిల్లు వద్ద మిల్లు కార్మికులుచేస్తున్న అల్లరినివారణకు పోలీసులలాఠీ ఛార్జీచేసి ఎక్కడివారినక్కడ చెల్లాచెదురు చేశారు.

ట్రీట్స్ అమ్మబడును

పశువుల ఆసుపత్రులకు పనికివచ్చే 2" బోరు పెవీ గేజ్ కళాయిపైపుతో చేసిన "టుబులర్ ట్రీట్స్" అమ్మబడును.

మహాబూబ్ ఫిటింగ్స్, విజయవాడ—3

క్రొత్త నటులు కావలెను

అంతా కొత్తవారితో ఆంధ్రప్రదేశ్‌లో పూర్తి అవుట్ డోర్‌లో నిర్మిస్తున్న తెలుగు చిత్రములో ముఖ్య భూమికలలో నటించుటకు 20 సం. వయస్సు దాటిన, అనుభవము, ఉత్సాహము కలిగినవారికి అవకాశము ఇవ్వబడును. పై అర్హతలు గలవారు వెంటనే ప్రోఫెలు, స్నేప్ పోటోలతో 35 సైజుకు స్టాంపులు జతచేసి పంపవలెను.

SREE PICTURES,
Eluru Road, Vijayawada-2

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు :— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీస్, (సెకండ్ ఫ్లోర్ 3/186, మౌంట్ రోడ్, మద్రాసు— 600002.

డ్యూటీ సాల్టు కమిషనరు వారి కార్యాలయము,
మద్రాసు— 600006.

వక్కపాడు సాల్టు ఫ్యాక్టరీ (విశాఖపట్నం జిల్లా) ఆంధ్రప్రదేశ్ వద్దగల నీటి పాయకు అడ్డముగా ఆర్. సి. సి. స్లాబ్‌తో వేయుటకు వంతెన నిర్మించుటకు డ్యూటీ సాల్టు కమిషనర్, శాస్త్రి భవన్, పి. బి. నెం. 706, మద్రాసు— 600006 వారి చేత తేది 9—9—1974 సా. 3 గంటల వరకు సీలు వేసిన టెండర్లు దాఖలు చేయ గోరుచున్నారు. ఎస్టిమేటు ఖరీదు రు. 20,552. షెడ్యూలు మరియు యితర వివరములతో గల టెండరు ఫారములను మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ సాల్టు, నోపాడవారి ఆఫీసు నుండి గాని లేక సాల్టు ఫ్యాక్టరీ ఆఫీసర్, వక్కపాడు సాల్టు ఫ్యాక్టరీ, పి. ఒ. వక్కపల్లి, విశాఖపట్నం జిల్లా వారి నుండి గాని పని వేళలలో తేది 7—9—1974 వరకు పొందవచ్చును.

davp 563(29)/74

రాష్ట్రపతిగా శ్రీ ఫక్రుద్దీన్ ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

సీటుఖాళీగావుంది. ఇద్దరు సభ్యుల అనర్హులుగా కోర్టుఉత్తర్వులవల్ల ప్రకటింపబడ్డారు. కాంగ్రెసు సభ్యుల వోట్లు 33440 కాగా, శ్రీ ఫక్రుద్దీన్‌కు మొత్తం 38456 వోట్లు వచ్చాయి. శ్రీ చౌధురికి 2128 వోట్లు వచ్చాయి.

హర్యానాలో

ఆంధ్రప్రదేశ్‌తోపాటు హర్యానాలోకూడ 51 మంది కాంగ్రెస్ శాసనసభ్యులతోపాటు 15 మంది ఇతరులు—ఇండిపెండెంటు విన్న పార్టీలవారు కూడా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఫక్రుద్దీన్‌ను బలపరచారు. ప్రతిపక్షాలకు చెందిన 9 మంది మాత్రమే శ్రీ చౌధురికి వోటు చేశారు.

మధ్యప్రదేశ్‌లో తక్కువ ఓట్లు

అయితే హిందీభాషాప్రాంతమైన మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ వోట్లసంఖ్యతో పోల్చినప్పుడు కాంగ్రెసు అభ్యర్థికి తక్కువ వోట్లు వచ్చినట్టు బయటపడింది. అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీసభ్యులు 232 మంది వున్నారు. వారి వోట్లసంఖ్య 32712. కాని శ్రీ అహమ్మద్‌కు వచ్చిన వోట్లు 31725 మాత్రమే. దీనినిబట్టి ఏడుగురు కాంగ్రెసు సభ్యులు వోటు చేయలేదని లేదా వారి వోట్లు రద్దు అయినవని లేదా ప్రతిపక్ష అభ్యర్థికి వోటు చేశారని భావించవలసి వుంటుంది. కొందరు ఇండిపెండెంట్లు, ప్రాంతీయ పార్టీలవారు శ్రీ అహమ్మద్‌కు వోటు చేసివుంటే, కాంగ్రెస్ పార్టీ సభ్యులలో ఇంకా హెచ్చుమంది కాంగ్రెస్ అభ్యర్థికి వోటు చేయలేదని చెప్పుకోవచ్చు.

వోట్లవివరంనుబట్టి చూడగా, అయిదు గురు సి. పి. ఐ. సభ్యులకు తోడు, కనీసం 9—10 మంది సభ్యులు వోటు చేయలేదని తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ జనసంఘ్‌కు బలమైన రాష్ట్రం. శాసన సభలో దాని సభ్యులు 46 మందివున్నారు. యు. పి. తర్వాత (61మంది సభ్యులు) మధ్యప్రదేశ్ పలుకుబడి బాగా వున్న రాష్ట్రంగా వుంది.

కేరళలో మార్పు

ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ చౌధురికి హెచ్చు వోట్లు వచ్చాయి. కాని మణిపూర్, నాగాలాండు, మేఘాలయ రాష్ట్రాలలో ఆయనకు ఒక్క వోటు కూడా రాలేదు.

రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి కార్పొరేషన్

హైదరాబాద్, ఆగస్టు 20: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఏడాది ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తుందని మంత్రి శ్రీ జలగంవెంగళరావు నేటి ఉదయం రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ అధికారుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రకటించారు

అరవై లక్షల రూపాయల పెట్టుబడితో నెలకొల్పే ఈ కార్పొరేషన్, భారీ స్థాయిలో చలనచిత్ర నిర్మాణానికి పరుపాయం సమకూర్చే నిమిత్తం హైదరాబాద్‌లో స్టుడియోల నిర్మాణానికి ఋణాలు యిస్తుంది. చలనచిత్ర పరిశ్రమలో పేరుగా ప్రవేశించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం కాదు గనక, ప్రభుత్వం సినిమా థియేటర్‌లను నిర్మించడం పట్ల ఆయన వ్యతిరేకత వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ నాటున్న పరిశ్రమ అన్నింటిలోకి చలనచిత్ర పరిశ్రమ పెద్దదని అది అవిచ్ఛిన్నంగా పెరగాలని తాము కోరుతున్నామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

ఆంధ్రపత్రిక ప్రతినిధి యిలా తెలియజేస్తున్నారు. సమాచార పౌరసంబంధాల శాఖ ప్రజలకు శక్తిమంతంగా సేవ చేయగలందులకు గాను శాఖను పటిష్టం చేయడానికి సాధ్యమైన ఆర్థిక సహాయమంతా చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

జూబిలీ హాలులో నేటి ఉదయం జరిగిన ఈ సభకు సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం లతీఫ్‌అన్సారీ అధ్యక్షత వహించారు.

ప్రచారశాఖ సమర్థంగా పని చేసి ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అవగాహన చేయడంలో తోడ్పడాలని ముఖ్యమంత్రి కోరారు.

తగినంత ప్రచారం జరగక పోవడంవల్ల ప్రభుత్వ విధానాల విషయంలో స్వార్థపరులు ప్రజలకు అపోహలు కలిగిస్తున్నారని శ్రీ వెంగళరావు తెలిపారు. హాస్టల్ చార్జీలను పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గురించి ప్రస్తావిస్తూ, హాస్టల్ చార్జీల పెంపు పేరుతో పనికి పరుపాయాలను ప్రభుత్వం తగ్గిస్తున్నదని హరిజనులనే పేరుతో కొందరు అపోహ సృష్టించడానికి ప్రయత్నించారని ఆయన అన్నారు.

సమాచార శాఖమంత్రి శ్రీ అన్సారీ అధ్యక్షోపన్యాసం చేస్తూ, వాణిజ్య, సమాచారశాఖ నుండి వినోదపుపన్ను క్రింద 80 లక్షల రూపాయలు ర

వరదలభీభత్సందృష్ట్యా బీహార్ ఉద్యమ విరమణ

జయప్రకాశ్‌కు జగజీవన్‌రావ్ విజ్ఞప్తి

పాట్నా, ఆగస్టు 20 : ఉత్తర బీహార్‌లో వినాశనాన్ని కలిగించిన వరదలను, దక్షిణ బీహార్ ప్రజల అనావృష్టిని దృష్టిలో ఉంచుకుని బీహార్ శాసనసభ రద్దుకై ఆందోళనను విరమించవలసిందని లోక్‌నాయక్ జయప్రకాశ్‌నారాయణ్‌కు నిన్న విజ్ఞప్తి చేశారు.

శ్రీ నారాయణ్ దేశాయ్, త్యాగరాజం అద్వితీయమైనవనీ, ప్రకృతి విపర్యయాల ఎర్పడిన సమస్యను ఎదుర్కొని, రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడవలసిందిగా లాయ ఆయనకు విజ్ఞప్తి చేస్తున్నామని శ్రీ జగజీవన్‌రాం రెండు రోజులపాటు కొనసాగిన బీహార్ ప్రదేశ్‌కాంగ్రెసు సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

వినోదాలను విస్మరించి, పనులను, అనావృష్టిపీడిత ప్రాంతాలకు వెళ్లవలసిందని, సహాయక చర్యల నిర్వహణలో తోడ్పడవలసిందని శ్రీ రామ్ కాంగ్రెసువాదులకు సలహా ఇచ్చారు.

కాంగ్రెసుపార్టీ మహత్తరమైన చరిత్ర గల గొప్పపార్టీ అని ఆయన అన్నారు. పార్టీలో వర్గాలు ఉన్నమాట వాస్తవమే అయినా, ఇది ఏమీ కొత్తకాదని, ప్రజాస్వామిక పార్టీలో వివిధ సమస్యలపై అభిప్రాయభేదాలు ఉండటం గమనించేనని, అయితే ఇది వైషమ్యానికి దారితీయరాదని కూడా శ్రీ రామ్ తెల్పారు.

ఐక్యంగా పనిచేయవలసిందని రాష్ట్ర నాయకులను ఆయన సలహా ఇచ్చారు.

కాంగ్రెసుపార్టీకి కొన్ని ఇతర పార్టీల మద్దతు లభిస్తున్నదనీ, అంతమాత్రంచేత వాటి మద్దతు లేనట్లయితే అది పనజాలదని ఎవరూ భావించరాదనీ, అలాంటిభ్రమ ఎవరికైనా ఉంటే క్రమేపీ వారికి కనువిప్పు కలుగుతుందనీ అన్నారు. అయినప్పటికీ కాంగ్రెసు పార్టీ తన మిత్రులను మరచిపోదని కూడా ఆయన చెప్పారు.

———:o:———

విద్యుత్ కార్మికులకు జరుగుతున్న అన్యాయం

విజయవాడ, ఆగస్టు 20 : "విద్యుత్ కార్మికుల కోర్కెల పరిష్కారాన్కి కృషి" అన్న పత్రికా ప్రకటనలో, ఎ. పి. ఇ. ఇ. యూనియన్ కార్యదర్శి శ్రీ ఉమా మహేశ్వరరావు తెలిపినట్లు విద్యుత్కర్మందలితో గుర్తింపబడిన యూనియన్‌నా తాము కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఎప్పటికప్పుడు మారే కరువుభత్యం ఒ. ఎస్. ఎస్. పర్యాచార్జీడ్ మరియు ఎస్. ఎం. ఆర్. కార్మికులకు మాత్రమే వర్తిస్తుంది.

కరువుభత్యం అనేది సంస్థలోని అందరికీ వర్తించాలేగా ఏ వర్గమూ నిర్దిష్టం చేయబడరాదు కా) కుదిరిన ఒప్పందం కొన్నివర్గాల కార్మికులకు మాత్రమే పరిమితమైంది. అందుకే మిగతా పనివారు ఆందోళనకుదిగవలసివచ్చింది ఈ రకమైన పక్షపాత నిర్ణయాలతో కూడిన ఒప్పందాలు ఎవరైనా గర్హిస్తారు

కాగా, వారు ప్రకటనలో పేర్కొన్న సంఘం ఏర్పాటుండనది కేవలం ఉద్యోగులకు, కార్మికులకు వేతనాలలో పున్న వ్యత్యాసాలు పరిశీలించటానికి మాత్రమేగాని "పరిరక్షిన కరువుభత్యం అందరికీ వర్తింపు" అన్న అంశం పరిశీలించడాన్కి మాత్రం కాదని, ఈ ప్రకటన చూసి ఏ వక్కరూ మోసపోరని విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ సహాయ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. హెచ్ కె శర్మ తెలుపుతున్నారు.

———:o:———

కర్నూలు జిల్లాలో ఎరువుల కార్డుల పంపిణీ

కర్నూలు, ఆగస్టు 20 : కర్నూలుజిల్లాలో నూటికి 75 మంది గ్రామస్థులకు ఎరువుల కార్డుల పంపిణీ చేశారని, ప్రతి గ్రామానికి గ్రామ సంఘం ఏర్పాటయిందని జిల్లా కలెక్టరు శ్రీ కె. కోపలరావ్ పత్రికా విలేకరులకు చెప్పారు. గ్రామసంఘాల పర్యవేక్షణలో ప్రతి రైతుకు లభించవలసిన ఎరువులు లభించేట్టు చూడడానికి చర్యలు తీసుకున్నారన్నారు.

బళ్లారి జిల్లాలో తుంగభద్ర దిగువ కాలువగండ్లు పరదుమ్మత్తు జరిగిందని, తమ వాటాజలం ఇప్పుడు లభిస్తున్నదని అన్నారు. స్థానిక హోటళ్లలో పదార్థాల ధరలు పెరుగుదలను గురించి ప్రస్తావిస్తూ పౌర సరఫరాల శాఖకు చర్య తీసుకుంటున్నారన్నారు.

ఈసారి 900 టన్నుల బియ్యం, 350 టన్నుల పంచదార జిల్లాకు కేటాయించారు. ఇదివరకే మిల్లరుల కోటా 160 టన్నుల బియ్యం ఉంది. (స్వ.వి.)

———:o:———

గుంటూరులో సబ్బుల బ్లాక్ మార్కెట్

గుంటూరు, ఆగస్టు 20 : సత్యనారాయణ జనరల్ స్టోర్స్‌కు చెందిన చిలుకూరి కోటయ్య సబ్బులు, అమూల్ స్ప్రే, గొల్లభామ పౌడర్బాలు బ్లాక్‌మార్కెట్ చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. సర్‌యిలెన్స్ స్క్వాడ్ శ్రీ ఎం. రంగప్రసాద్, శ్రీ కృష్ణారావు ఈ దాడిని శ్రీ ఎం. రామన్న పర్యవేక్షణలో నిర్వహించారు.

సబ్బులుగల 170 పెట్టెలు పట్టుకున్నారు. (స్వ. వి.)

రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవాలు

విజయవాడ, ఆగస్టు 20: కంపిపాడు గ్రామ కాంగ్రెసుసంఘం ఆధ్వర్యంలో అశోక్నూపంపన్న సమితి అధ్యక్షులు శ్రీ సి. మహాదేవరావు జాతీయ జండాను ఎగురవేశారు. బాలురకు మిఠాయి పంచిపెట్టారు.

తె. మామిడాడ : రాష్ట్రస్థాయి సమితితోని కూడాడ మామిడాడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల వద్ద శ్రీ కాకాగంగరాజు పతాకావిష్కరణ చేశారు. శ్రీ కర్రాపుల్లయ్యశాస్త్రిమాట్లాడారు. శ్రీ తలాటం వీరభద్రరావు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

లగడపాడు : గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా లగడపాడులో శ్రీ రావెల వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవం జరిపారు. శ్రీ ఎం. వెంకట్రావు, శ్రీ ఎం. నరసింహారావు ప్రసంగించారు. శ్రీ వి. సీతారాములు వందన సమర్పణ చేశారు.

పర్వారావుపేట: పర్వారావుపేట ఫిట్టి రైతులు ఆసోసియేషన్‌వారు జరిపిన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సభకు శ్రీ తోండపు వెంకటసుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ కాసు కృష్ణారెడ్డి పతాకావిష్కరణ జరిపారు. శ్రీ కట్టూరామలు, శ్రీ పక్కలపాడు సూర్యప్రకాశరావు, శ్రీ యక్కలికృష్ణయ్య ప్రసంగించారు. శ్రీ బొలిశెట్టి రామమోహనరావు వందన సమర్పణ చేశారు.

పైలవరం : కృష్ణాజిల్లా పైలవరం పరిషత్ ఉన్నత పాఠశాలన్న సమితి అధ్యక్షులు శ్రీ కొనుటి భాస్కరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. హెచ్. కృష్ణమూర్తి ప్రసంగించారు. బాలలకు మిఠాయి పంచిపెట్టారు.

నూజివీడు : నూజివీడు సమితి ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. సమితి అధ్యక్షులు శ్రీ చెరుకూరి కుటుంబరావు జండా ఎగురవేశారు. బి. డి. వో. శ్రీ కె. బ్రహ్మేశ్వరరావు ప్రసంగించారు. బాలలకు మిఠాయి పంచిపెట్టారు.

ఈడుపుగల్లు : కృష్ణాజిల్లా ఈడుపుగల్లు పంచాయితీ ఆవరణలో సర్‌పంచ్ శ్రీ సుంకర సత్యనారాయణ పతాకావిష్కరణ చేశారు.

ఉత్సవ సభలో శ్రీయుతులు కోనేరు వెంకటకృష్ణయ్య, పీరమాదేని బసవయ్య, పర్వతనేని కోటేశ్వరరావు, కుందేరు సీతారామస్వామి, కొసరాజు వెంకటేశ్వరరావు ప్రసంగించారు. ఎక్సిక్యూటివ్ అధికారి శ్రీ జి. యోగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

పశ్చిమవెర : దివితాలూకా పశ్చిమవెర గ్రామపంచాయితీ కార్యాలయంవద్ద శ్రీ తల గడదేవి పాండురంగనిటల్ పతాకావిష్కరణ చేశారు. శ్రీ భోగాది మాణిక్యారావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ యండాడ సత్యనారాయణకు సన్మానం చేశారు. సర్‌పంచ్ శ్రీ బి. వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

నడికూడి : నడికూడి ఆంధ్ర సిమెంటు కంపెనీ మైన్సు ఎంప్లాయీస్ కో—ఆపరేటివ్ స్టోర్సు సభ్యులు స్వాతంత్ర్య దినోత్సవంనాడు శ్రీ కె. ఆర్. వెంకటరమణచే పతాకావిష్కరణ జరిపించారు. శ్రీ ఎం. పరవాసుదేవ్ అధ్యక్షత వహించారు. శ్రీ ఎ. అమరయ్య వందన సమర్పణ చేశారు.

పెనుగంచి : పట్టిన గోదావరి జిల్లా పెనుగొండలో శ్రీ రాడిపేటినారాయణశాస్త్రి పతాకావిష్కరణ చేశారు. పూలగింపు జరిపారు.

శ్రీమతి దేగల వెంకటరత్నమ్మ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ ముదుగంటి జగన్నాథశాస్త్రికి సన్మానం చేశారు.

శ్రీయుతులు జువ్వాది రామమోహనరావు, బొడ్డు వెంకటసుబ్రహ్మణ్యం, తాడి సూర్యనారాయణరెడ్డి, రంధరాములు, గ్రంథ వెంకటలింగం, దేగల సూర్యనారాయణ మాట్లాడారు.

సామర్లకోట : ఇందిరా బాలానంద కార్యాలయంలో సుభాస్‌సింగ్ క్షత్రియ జాతీయ పతాకావిష్కరణ చేశారు. బాలలకు మిఠాయిపంచి పెట్టారు.

మాగల్లు : నందిగామ తాలూకా మాగల్లులో ప్రెఫదిమోడ్డుత పాఠశాలవద్ద సర్‌పంచ్ శ్రీ చెరుకుమిల్లి వెంకటయ్య జండాఎగురవేశారు. బాలలకు మిఠాయి పంచిపెట్టారు. శ్రీ ఎస్. కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

పెరవలి : పెరవలి సమితి కార్యాలయం వద్ద సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఆకులభాస్కరరావు జెండా ప్రతిష్ఠాపన చేశారు. కాపవరంలో కూడా పతాకం ఎగురవేశారు. బి. డి. వో. శ్రీవైద్యకుమార్ అధ్యక్షత వహించారు.

శ్రీ ఎం. వాసేశ్వరరావు, శ్రీ భాస్కరరావు, శ్రీ జి. కృష్ణమూర్తి మాట్లాడారు. శ్రీ పి. సాంబశివరావు స్వాగతం పలికారు. శ్రీ ఎ.సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

———:o:———

రచయిత్రుల మహాసభలు

విజయవాడ, ఆగస్టు 20 : రచయిత్రుల మహాసభలు నవంబరు నెలలో విజయవాడలో జరుగబోతున్న సందర్భంలో పై సభలను దిగ్విజయముగా నిర్వహించడంలో సాయపడే ఉత్సాహము గల మహిళలు మహిళా సంఘాలు 25వ తేదీలోపుగావచ్చి తమను సంప్రదించవలసిందిగా అధ్యక్ష సంఘాధ్యక్షురాలు శ్రీమతి బి. విజయలక్ష్మి (ఏమ్‌కో ఆఫీస్, సీతారాంపురం—విజయవాడ) వ్రాస్తున్నారు.

———:o:———

గుంటూరు, ఆగస్టు 20 : ఎరువుల బ్లాక్ మార్కెట్ చెస్తున్నందుకు, తెగుళ్ల నివారణ కల్తీ మందులు తయారు చేస్తున్నందుకు జవ్వాది రామచంద్రరావు, దేవిసెట్టి పుల్లారావు, మంజలూరి రాధాకృష్ణమూర్తిలను పోలీసులు అరెస్టు చేశారు. (స్వ. వి.)

పి.డబ్ల్యూడి, రహదార్ల శాఖ మంత్రి శ్రీ చనుమాలు వెంకటరావు స్వాతంత్ర్యోత్సవంనాడు విజయవాడ అబ్బీపేటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం.

హైదరాబాద్, విశాఖపట్నంలలో ఉద్యోగస్తురాండ్రకు హాస్టళ్లు

)"ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20 : ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలకోసం హైదరాబాద్‌లోను, విశాఖపట్నంలోను ఒక్కొక్క హాస్టలు ప్రారంభించడానికి ప్రభుత్వం మంజూరు చేసిందని మహిళా, శిశు సంక్షేమ డైరెక్టరు పేర్కొన్నారు.

ప్రతిహాస్టలులోను 50 మందికి వసతి ఉంటుంది. గదులు, వసతి అవకాశాన్ని బట్టి ప్రతిఒక్కరికి ఒకపోకపో గదినా, ఇద్దరికి, ముగ్గురికి ఒక గది చొప్పునగాని వసతి ఏర్పాటు చేస్తారు. మంచం, కొయ్య బీరువా కూడా కేటాయిస్తారు. ఉదయం టిఫిన్, కాఫీ, భోజనం, సాయంత్రం టీ, రాత్రి భోజనం ఏర్పాటు చేస్తారు. నెలకు భోజనం వగైరాల చార్జి రు. 85, కామన్ గదికి రు. 15, సింగిల్ రూముకు రు. 50 చొప్పున వసూలు చేస్తారు.

విద్యుత్ వగైరా యితర ఖర్చుల కింద నెలకు రు. 40 వసూలు చేస్తారు. అన్నిటి మొత్తం ఒకనెల అడ్వాన్సు మొదటి వసూలు చేస్తారు.

ఈ హాస్టళ్లలో చేరగోరువారు తమ దరఖాస్తులను హైదరాబాద్ జిల్లా (పట్టణ) మహిళా సంక్షేమ డైరెక్టరుకు, విశాఖపట్నంవారు విశాఖజిల్లా మహిళా సంక్షేమ అధికారికి పంపవచ్చు. జిల్లా మహిళా సంక్షేమ అధికారులనుండి పొందవచ్చు.

పొందూరు ఖద్దరుకు గిరాకీ

కాకినాడ, ఆగస్టు 20 : దేశంఅంతటా పొందూరుఖాదీ పేరుపొందిందని, బొంబాయి యి కలకత్తా, ఢిల్లీలలోని ఖాదీభాండారులలో దీనికి ఎక్కువ గిరాకీ కలదని ఖాదీగ్రామీణ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. రామచంద్రన్ యిక్కడ చెప్పారు. అయితే పొందూరులో పనిచేసేవారు సరిగా వెలుతురు లేని షెడ్డులలో పని చేస్తున్నారన్నారు.

పనివారు తమంతటతాముగా నిర్వహిస్తున్న పరిశ్రమను శ్రీ రామచంద్రన్ సందర్శించారు. సాలుకు 24 లక్షల రూపాయల విలువగల ఉత్పత్తి సాధిస్తున్నారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలలో పనిచేసే శ్రీ రామచంద్రన్ యిక్కడకు వచ్చారు.

ఇక్కడి సందర్శనలో రు. 60 లక్షల విలువగల ఖద్దరు తయారవుతున్నది మంచి రకం ఖద్దర కూడా తయారవు లోందన్నారు. ఒక కుదురు రాట్నంలో యింక యికోడ పని చేస్తున్నారన్నారు.

రాష్ట్రంలో రజకుల హర్తాళ్

విజయవాడ, ఆగస్టు 20: రాష్ట్ర రజక జనసేవా సంఘం పిలుపు మనసరించి 14 వ తేదీన విజయవాడ పట్టణంలో రజకులు హర్తాళ్ జరిపారు. లాండ్రీలు, డ్రై క్లీనింగ్ షాపులు దోబీఘాటాలు, పని చేయలేదు.

దాదాపు రెండువేల మంది రజకులు వూరేగింపు జరిపారు. శ్రీయుతులు పల్లంపల్లి దుర్గారావు, కె. వెంకటేశ్వరరావు బి. నాగయ్య కె. నరసింహమూర్తి, వి. వెంకటేశ్వరరావు, ఎం. తాతయ్య, పి. సత్యనారాయణ, టి. హారెయ్య, పి. నరసింహమూర్తి అధ్యక్షత వహించారు.

కలెక్టరుకు, తహసిల్దారుకు వినతి పత్రాలు సమర్పించారు. రజకవృత్తికి చెరువులు చెరువుల ప్రక్కగా గం ఖాళీ స్థలములు, కేటాయించాలని సోడాయాష్, సబ్సిడీ కంట్రోలు ధరలకు అందజేయాలనికోరారు. శ్రీ పల్లంపల్లి దుర్గారావు అధ్యక్షతన సభ జరిగింది.

పెద్దాపురం

పెద్దాపురం, ఆగస్టు 20: తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం తాలూకా, పట్టణ రజక సేవాసమితి వారు 14 వ తేదీన పూర్తి హర్తాళ్ జరిపారు.

శ్రీ పెదురుపాక వీరన్న నాయకత్వంలో వూరేగింపు జరిగింది. శ్రీ పిలేశ్వరరావు సూత్రధారి, శ్రీ ఆర్. ఆంజనేయులు, శ్రీ బి. వీరభద్రరావు ప్రభృతులు వూరేగింపులో పాల్గొన్నారు. ఆర్. డి. ఒ. కు, తహసిల్దార్‌కు వినతి పత్రాలు సమర్పించారు.

అద్దంకి

అద్దంకి, ఆగస్టు 20: అద్దంకి తాలూకా రజకజనసేవా సంఘం ఆధ్వర్యంలో యిక్కడ పెద్ద వూరేగింపు జరిగింది. 14 వ తేదీన రజకులు హర్తాళ్ జరిపారు.

శ్రీ గొల్లపూడి ఆంజయ్య తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

తదుపరి జరిగిన సభలో శ్రీయుతులు గొల్లపూడి ఆంజయ్య, చాట్రగడ్డ సాంబమూర్తి, యాసారపు శ్రీనివాసరావు, పెన్నుపల్లి సింగయ్య, కటారి బలరామరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ ఈపెనగళ్ల నరసింహారావు వందన సమర్పణ చేశారు.

ఆకివీడు

ఆకివీడు, ఆగస్టు 20: 14 వ తేదీన ఆకివీడు రజకసంఘం హర్తాళ్ జరిపింది. 500 మందితో వూరేగింపు జరిపారు.

శ్రీ పాలేటి వెంకట్రావు అధ్యక్షతన సభ జరిగింది. సంఘ అధ్యక్షులుగా డా. వి. కృష్ణమూర్తిని ఎన్నుకున్నారు.

గుడివాడ

గుడివాడ, ఆగస్టు 20: రజకులకు ప్రభుత్వం చెరువులు, వారి వృత్తికి అవసరమయిన రోజా మొదలయిన వస్తువులు కంట్రోలు ధరలకు యివ్వనందుకు నిరసనగా 14వ తేదీన రజకులు బంద్ జరిపారు. వారి దుకాణాలు మూసివేశారు. వూరేగింపు జరిపారు. తహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. (స్వ.వి.)

తోట్లవల్లూరు

తోట్లవల్లూరు, ఆగస్టు 20: తోట్లవల్లూరు రజకజనసేవా సంఘం వారు హర్తాళ్ జరిపారు. వేయి మంది వూరేగింపులో పాల్గొన్నారు. శ్రీ గుత్తా సత్యనారాయణ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ వల్లూరి కోటయ్య, శ్రీ వోగిరాల అర్జునరావు మాట్లాడారు. శ్రీ వల్లూరి రాధ వందన సమర్పణ చేశారు.

పెనమకూరు

పెనమకూరు, ఆగస్టు 20: పెనమకూరు రజకజనసేవా సంఘం వారు 14వ హర్తాళ్ జరిపారు. వూరేగింపు చేశారు.

దేవరపల్లి

దేవరపల్లి, ఆగస్టు 20: దేవరపల్లి గ్రామ రజకజన సేవాసంఘం వారు హర్తాళ్ జరిపి వూరేగింపు చేశారు.

——:o:——

సర్కస్ విద్యాబోధన

విజయనగరం, ఆగస్టు 20 : సర్కస్ విద్యాబోధనకు ప్రభుత్వం రెసిడెయిల్ శిక్షణాకేంద్రాలు ఏర్పాటు చేయటానికి, గేట్ వోలియంటిక్ సర్కస్ జనరల్ మేనేజర్ శ్రీ ఎం. ఆనందన్ యిక్కడ పత్రికా విలేకరులగోష్ఠిలో చెప్పారు. దేశంలో 12 సర్కస్ కంపెనీలు ఉన్నాయన్నారు ఇతర దేశాలనుంచి సర్కస్ కంపెనీ లకు జంతువు కొనుగోలుకు విదేశీమారకం కావాలన్నారు. (స్వ.వి.)

అమలాపురం వాణిజ్య పరిశ్రమల మండలి

అమలాపురం, ఆగస్టు 20 : అమలాపురంలో వివిధ వర్తక సంఘాల ప్రతినిధులు సమావేశమయి అమలాపురం వాణిజ్య పరిశ్రమల మండలిని ఏర్పాటు చేసుకున్నారు.

ఈ రిగుల కార్యవర్గం ఎన్నికయింది :

శ్రీ కొల్లాటి చినవెంకటరత్నం (పైనరు) అధ్యక్షులు, శ్రీ తిక్కనరెడ్డి పల్లపరాజు, శ్రీ శేట్ భోకర్ చంద్ (ఉపాధ్యక్షులు) శ్రీ గొర్తి సూర్యనారాయణ (కార్యదర్శి) శ్రీ సిహెచ్. సత్యనారాయణమూర్తి, శ్రీ కె. రామమూర్తి, జాయింట్ కార్యదర్శులు.

శ్రీ తటవర్తి సత్యగోవిందరావు కోశాధికారి. (స్వ.వి.)

వెండి, బంగారం ధరలు

ఆగస్టు 20:

బొంబాయి మార్కెట్		
వెండి కిలో	రు.	1133—00
బంగారం	రు.	512—00
కలకత్తా మార్కెట్		
వెండి కిలో	రు.	1105—00
హైదరాబాద్ మార్కెట్		
వెండి 1 కిలో	రు.	1105—00
„ 10 గ్రాములు	రు.	11—25

'ప్రజాసేవకుడు' పదానికి విస్తృత నిర్వచనం అవసరం

రాజమండ్రి, ఆగస్టు 20: 'ప్రజాసేవకుడు' అనే పదానికి గల నిర్వచనం విస్తృత పరచవలసి, ఎం. పి. లు, శాసన సభ్యులు, స్థానిక సంస్థల సభ్యులు, ఎన్నికల సంఘం గుర్తించిన అన్ని రాజకీయ పక్షాలలోను పదవులు నిర్వహిస్తున్న సభ్యులు ఈ నిర్వచనం క్రిందకు రావాలని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ విఠల్ రెడ్డి మొన్న రాత్రి ఇక్కడ తూర్పు గోదావరిజిల్లా డ్రిబ్యునల్ లాయర్ల సంఘాన్ని ప్రారంభించేస్తూ సూచించారు.

ప్రస్తుతం రాజకీయవాదులే ప్రముఖంగా 'ప్రజాసేవకులు గా (పబ్లిక్ సర్వెంటు) చెలామణీ అవుతున్నారు. కాని ఈ 'పబ్లిక్ సర్వెంటు' పదాన్ని ఇంకా విస్తరంగా నిర్వచిస్తూ, అలాంటివారి సందర్శనా అవసరాలు నిరోధ చట్టం క్రిందకు ఎందుకు తీసుకు రాకూడదో బోధపడటంలేదు'అన్నారు.

నేర స్వభావంగల అక్రమ ప్రవర్తన నిర్వచనం కూడా విస్తృత పరుస్తూ చెక్కు లేదా రసీదు మీదనో ఇతరరూపేణ ఏవిధమయిన డబ్బు తీసుకున్నా అది అట్టి నిర్వచనం క్రిందకు చేర్చాలని సూచించారు.

మన్ను ఎగవేత, ప్రజారోగ్య రక్షణ విషయాలలో న్యాయస్థానాలు తగు పాత్రను నిర్వహించవలసి వస్తున్నదన్నారు.

ک——:o:——

కృష్ణాజిల్లాలో చౌకడిపోలు

బందరు, ఆగస్టు 20: కృష్ణాజిల్లాలో ప్రస్తుతం చౌకడిపోలు 522 ఉన్నాయని, 484 పంచాయితీలలో నిరుపేదలకు కిరోసియ్యం రు. 1.44 వంతున అభిస్తారయని జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలియజేశారు.

ప్రభుత్వం జిల్లాలో వేయిమందికి ఉపాధి కలిగించాలంటే రెండు వేల మందికి అవకాశం కల్పించామన్నారు.

రైతులకు ఎరువులు అందడానికి 144 సహకార సంస్థల ద్వారా ఏర్పాటుచేసి కార్డులు యిచ్చారు. అపూర ధాన్యాల సరఫరా సక్రమంగా జరుగుతుందన్నారు. జిల్లాలో పదివేలఎకరాల బంజరు భూమి పంపిణీ జరిగింది. భూస్వాముల అక్రమణలో ఉన్న నాలుగు వేల ఎకరాలను స్వాధీన పరచుకుని పేదలకు పంచారన్నారు. బందరు సముద్ర తీరంలో మత్స్య పరిశ్రమ పునరుద్ధరణ పట్ల శ్రద్ధ చూపబడుతున్నదన్నారు.

జీవితభీమా సంస్థ సహాయంతో రెండు వేలమందికి గృహవసతి కలిగించారన్నారు. (స్వ.వి)

——— ని———

రామన్ అండ్ డెమ్ లిమిటెడ్

బొంబాయి, ఆగస్టు 20 : పై కంపెనీ డైరెక్టరు సమావేశంలో 74 మార్చి 31తో అంతమయ్యేసంవత్సరానికి ఈక్విటిపాటా ఒక టికి 0.80 పైసల వంతున డివిడెండు యిచ్చుటకు తీర్మానించారు. కడచిన సంవత్సరం ఒక రూపాయి వంతున డివిడెండు చెల్లించడం జరిగింది. అయితే కేంద్ర ప్రభుత్వము డివిడెండ్లు చెల్లించే విషయంలో ప్రవేశపెట్టిన క్రొత్త ఆర్డినెన్సు ననుసరించి ఈ ఏడాది డివిడెండును చెల్లించుటకు డైరెక్టర్లు సిఫార్సు చేసినారు.

కంపెనీ అమ్మకములు గడచిన ఏడాది 2.79 కోట్లు ఈయేడు 3.09 కోట్లు టర్నోవరు పెరిగినప్పటికి కంపెనీ నికర ఆదాయములో ముడిసరుకుల ధర, వుత్పత్తి ఖర్చులు పెరుగుటచే తగ్గుదల ఏర్పడింది.

కంపెనీ అభివృద్ధికి పదాలికలు సిద్ధపరచబడినవి.

కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు తెన్నేరులో హైస్కూలు భవనానికి శంకుస్థాపన చేసినప్పటి చిత్రం.

తెన్నేరు హైస్కూలు భవనం : శ్రీ పిన్నమనేని శంకుస్థాపన

తెన్నేరు, ఆగస్టు 20 : కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీపిన్నమనేని కోటేశ్వరరావు నేడు 12వ తేదీన కృష్ణాజిల్లా తెన్నేరు గ్రామంలో హైస్కూలు భవనానికి శంకుస్థాపన చేశారు. కంకిపాడు సమితి అధ్యక్షులు శ్రీ పిడికిటి మాధవరావు. ఉదయం 8—30 లకు పతాకావిష్కరణ చేయడంతో కార్యక్రమం ప్రారంభమైంది. భవన నిర్మాణ పథకమును గన్నవరం సమితి అధ్యక్షులు శ్రీ పి. ఎస్. రాయుడు ఆవిష్కరించి పథకం అధ్యక్షత వహించారు. గ్రామస్థులు తమ కర్తవ్యాన్ని తాము నిర్వహిస్తే పరిషత్ నుంచి తగు సహాయం లభింప చేయుగలమని శ్రీ పిన్నమనేని హామీ ఇచ్చారు. భవన నిర్మాణమునకు తగిన నిధులు సమకూర్చడంలో తమ సహాయ సహకారములు ఉండగలవని శ్రీ రాయుడు వాగ్దానం చేశారు.

ఆంధ్రసేవ కార్యదర్శి శ్రీ ఎ. వి. ఎస్. నరసింహారావు పెద్దలు తమ చేయూత ఇచ్చి, అధికారులు తగు సహాయం చేస్తే దీనిని ఆదర్శపాఠశాలగా రూపొందించగలమన్నారు.

హైస్కూలు కమిటీ కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

పరుచూరు ప్రాంతంలో ప్రత్తి విత్తనాల క్షేత్రం

చీరాల, ఆగస్టు 20 : పరుచూరులో నాగార్జునసాగర్ ప్రాంతం ప్రత్తి రైతుల సభలో ప్రత్తి జాయింటు డైరెక్టరు శ్రీ కె. రాజచంద్రన్ (బొంబాయి) మాట్లాడారు. విత్తనాల అభివృద్ధి క్షేత్రం త్వరలో యీ ప్రాంతంలో ప్రారంభిస్తారన్నారు. పరిశోధనకు సౌకర్యాలు ఉంటాయి. ప్రత్తిపైరు వేసే ప్రాంతాన్ని శ్రీ రాజచంద్రన్ చూచారు. ఎరువుల కొరతను ఎదుర్కొనడానికి రైతులు ప్రత్యామ్నాయ పద్ధతుల అనుసరించాలన్నారు.

ఒకేరకం ప్రత్తి ఒక్కడపా మూడు లక్షల ఎకరాలలో వేస్తే ప్రసంద బ్యాంకు సహాయం లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ సీనియర్ జాయింటు డైరెక్టరు శ్రీ కె. రామమోహనరావు చెప్పారు. ప్రత్తివిలవను ప్రస్తుతం గల అయిదువందల రూపాయల రేటుకు విక్రయించవలసిందిగా కోరారు. ప్రభుత్వం 225 రూపాయలుగా మాత్రమే నిర్ణయించింది.

పంచదారవలెనే బహుళ పరిశ్రమకుకూడా సబ్సిడి యివ్వాలని శ్రీ బి. వి. శివయ్యకోరారు.

చీరాల ప్రత్తి డిప్యూటీ డైరెక్టరుకు శ్రీ కె. కోటేశ్వరరావు స్వాగతం చెప్పారు. రైతుల సంఘం కన్వీనర్ శ్రీ టి. శ్రీరామమూర్తి నివేదికపత్రం సమర్పించారు. రైతుల సమస్యలను శ్రీ జి. ఆర్. కె. రెడ్డి వివరించారు. స. వి

———:o:———

కాకినాడకు ఖాదీ గ్రామీణ పరిశ్రమల అధ్యక్షుని రాక

కాకినాడ, ఆగస్టు 20 : ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. రామచంద్రన్ కాకినాడలోని తూర్పు గోదావరి జిల్లా ఖాదీగ్రామోద్యోగ సమితిని దర్శించారు. రెండు లోహచరకా యూనిట్లు పని చేస్తున్నాయి. 66 మంది పని చేస్తున్నారు.

అధ్యక్షుడు శ్రీ ఎస్. రామభద్రరాజు కార్యదర్శి శ్రీ ఎస్. సత్యరాజు, సహాయ కార్యదర్శి శ్రీ రామారావు స్వాగతం చెప్పారు. సరి పడి పనికా యూనిట్లు కావాలని కోరారు.

యూనిట్ ఉత్పత్తి ప్రతిపదికపై బడ్జెట్ పంపజారు ఉండాలన్నారు. పంజారి రేటు పెరిగాలన్నారు.

జిల్లాకలెక్టరు శ్రీ పి. ఎస్. రంగారావు, తదితర అధికారులు శ్రీ రామచంద్రన్ వెంట ఉన్నారు. స్వ. వి

———:o:———

నిమ్మగడ్డ పాఠశాల భవనం

మొవ్వ, ఆగస్టు 20 : కృష్ణా జిల్లా మొవ్వ సమితిలోని నిమ్మగడ్డ గ్రామంలో పాఠశాల భవనానికి సమితి అధ్యక్షులు శ్రీ టి. వెంకటసుబ్బయ్య ప్రారంభోత్సవం చేశారు. పురిటిగడ్డ సర్‌పంచ్ శ్రీ పరుచూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

బి. డి. వో. శ్రీ బి. వి. కృష్ణారావు, శ్రీ ఎం. చంద్రశేఖరఅజాద్‌లు ప్రసంగించారు. శ్రీ ఎం. బాలభాస్కరరావు సంస్మరణార్థం సభవారు రెండు నిమ్నపాలు నమర్పణ పాటించారు. శ్రీ వి. లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు.

———:o:———

శ్రీశైలంలో దీపాలు

మార్కాపురం, ఆగస్టు 20 : శ్రీశైల మహాక్షేత్రంలో శ్రీ మల్లికార్జున ఆలయ ప్రవేశ ద్వారం నుండ

సంవత్సరానికి 130 లక్షల టన్నుల క్రూడ్ నూనె దిగుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : పెట్రోలు, డీజిలు ఇదివరకు కుదించిన ఒప్పందం గురించి చెబుతూ నాఫ్తా, మండలు మొదలైన పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి నిలిపివేయడానికి మంత్రి నిరాకరించారు.

—:o:—

పెట్రో—కెమికల్ పరిశ్రమల అవసరానికై ప్రస్తుతం నాఫ్తా 1 కోటి 40 లక్షల టన్నుల క్రూడ్ నూనెను దిగుమతి చేసుకుంటున్నట్లు, పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ పినాకపాణి ఘోష్ నిన్న పార్లమెంటులో తెలియజేశారు.

దేశానికి సుమారు ఒక కోటి 70 లక్షల టన్నుల క్రూడ్ నూనె సంవత్సరానికి అవసరమని అంటూనే దేశీయోత్పత్తి పెంచి మిగిలిన 30 శాతం క్రూడ్‌ను దిగుమతి చేసుకోవలసివస్తున్నదని మంత్రి అన్నారు.

ఈ సంవత్సరం ఇదివరకు 34 లక్షల టన్నుల క్రూడ్ నూనెను దిగుమతి చేసుకోవలసివస్తుందని, అయితే పెట్రోలియం రసాయనాల కార్యదర్శి శ్రీ పినాకపాణి ఘోష్ పెడ్డ తెలియజేశారు.

అయితే క్రూడ్ నూనె ధర నిలకడ, రైల్వే రక్షకభటులచే రైల్వే వ్యాన్ దోపిడి

మద్రాస్, ఆగస్టు 20 : దక్షిణ రైల్వేస్టేషన్‌లో ఒక రైలు లోడు వ్యాన్ నుండి సుమారు రూ. 2 లక్షల విలువ గల వస్తువులను దొంగిలించి పారిపోయారు. రైల్వే రక్షక భటులు మొదలు కొని ఇద్దరు రైల్వే సిబ్బందిలు కూడా ఈ దోపిడిలో పాల్గొన్నారు. వారిలో ఒకరు తండ్రీ కొడుకులు. వారిలో ఒకరు రైల్వే రక్షక భటులు అవుతారు.

రైల్వే రక్షక భటుని తండ్రి పారిపోయి, సమీపపు అమ్మబాటికి చెందిన పరుగులు పెట్టి పోలీసులకు పట్టుబడినట్లు తెలుస్తోంది. వారి వద్ద నుండి కొన్ని వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ దోపిడీలో పాలుపంచుకున్నట్లు ఇద్దరు రైల్వే సిబ్బందిలు అనుమానం. వారిలో ఒకరు రైల్వే రక్షక భటుని తండ్రి అని తెలుస్తోంది. సమీపపు అమ్మబాటికి చెందిన పరుగులు పెట్టి పోలీసులకు పట్టుబడినట్లు తెలుస్తోంది. వారి వద్ద నుండి కొన్ని వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

అయిదవ రాష్ట్రపతి ఎన్నికకు నిర్వహించిన భవనం పోలింగు కేంద్రంలో తమ వోట్లు వేసిన శ్రీ తిరిపతి చౌదరి, శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్

ఢిల్లీలో యువజనకాంగ్రెసు ప్రదర్శనలోపాల్గొన్న బొంబాయి సభ్యులు: నలుగురు నాయకుల విమర్శ

బొంబాయి, ఆగస్టు 20 : ఢిల్లీలో జరిగిన యువజన కాంగ్రెసు ప్రదర్శనలో పాల్గొనడానికి బొంబాయినుండి యువజన కాంగ్రెసు కార్యకర్తలు ఎన్ని చేయటంలో తీవ్రమైన లక్షణాలు ఉన్నందువలనే, యువజన కాంగ్రెసు కాంగ్రెసు కార్యకర్తల రైలు బుక్కింగ్ చేయిస్తూనే అవాంఛనీయ సంఘటనలు జరిగాయని, యువ ఎన్నికలు బాధ్యతైన బొంబాయి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గురునాథ్ కుంకర్ణి, రాజీనామా చేయాలని ఆ రైలులో ప్రయాణం చేసిన యువజన కాంగ్రెసు నాయకులు నలుగురు ఒక సంయుక్త ప్రకటనలో కోరారు.

ఒకవారంలోగా శ్రీ కుంకర్ణి రాజీనామా చేయకపోతే బొంబాయి యువజన కార్యవర్గం తాము స్వాధీనం చేసుకుంటామని వారు హెచ్చరిస్తూ బుధవార్ సంఘటనలపై పార్టీ నాయకులు దర్యాప్తు చేయాలని కోరారు.

అయితే యీ దర్యాప్తు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు వారు బాగా ఎవరికీ సంబంధం వుందరాదని వీరు స్పష్టం చేశారు.

ఢిల్లీలో యువజన కాంగ్రెసు కార్యకర్తల ప్రదర్శనకై బొంబాయినుండి బయలుదేరిన రైలులో 700 మందికి చోటు వుండగా 1600 మంది ఎక్కారనీ వీరిలో సుమారు 150 మంది మాటుకే ఢిల్లీ ప్రదర్శనలో పాల్గొన్నారనీ ఆ నాయకులు విమర్శించారు.

రైలులో ఎక్కడానికి ఎన్నిక చేయబడిన వారిలో దాదాపు అందరు వృత్తిచేత గూండాలేనని వారు విమర్శించారు.

—:o:—

సేలం, ఆగస్టు 20: ఇక్కడికి దగ్గరలో వున్న ఈరోపూర్‌లందు రథచక్రం భరువు పెరిగి ఒక ప్రక్కకు బరిగినందువలన ఇద్దరు రాంభక్తుల మరణించారు. మరియలు గురు గాయపడ్డారు.

మరణం

శ్రీమాన్ కరిరాజ పాండు, అభిమన్యుల తండ్రి శ్రీ బిట్రా అంజనేయులు గారు తేది 16—8—74 శుక్రవారం సా. గం. 7 ఆ. న్నస్సున్నరకై. కాపు తేది 26—8—74 సోమవారం మధ్యాహ్నం తాటికొండలో మా స్వగృహమందు పెద్ద కర్మ జరుగునుగనుక బంధు మిత్రులకు తెలియజేయడమైనది.

ఇట్లు వారి మేనల్లుళ్ళు,

తిరువీధుల సంజీవరావు,
,, హేమప్రసాద్
,, చెన్న కేశ్వరావు

జననం : 2—7—1896.
మరణం : 16—8—1974.

భారత్ ఆర్థిక వ్యవస్థకు రష్యా సహకారం: చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : భారత్, రష్యా సహకారం భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి రోగుడ ఎంతగానో దోహదపడిందని, ఈ సహకారం క్రమంగా అభివృద్ధి చెందుతున్నదని, ఉభయ దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా వాణిజ్య విస్తరణ జరుగుతున్నదని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ చెప్పారు.

సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియాకు చెందిన ఢిల్లీ విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పై విధంగా చెప్పారు. శ్రీ చవాన్ ఇంకా యిలా పేర్కొన్నారు:

"భారత్ నుంచి రష్యాకు పప్పులు, పాదరక్షలు, ఆహార వస్తువులు, తేయాకు మొదలైన వస్తువులు ఎగుమతి చేయబడుతున్నవి. రష్యా నుంచి పారిశ్రామిక వస్తువులు, ఫెర్రోమెటల్, పారిశ్రామిక యంత్రసామగ్రులు మనదేశానికి దిగుమతి అవుతున్నవి.

భారతదేశం ద్రవ్యోల్బణం, ఆహార కొరత, చమురు సంక్షోభం, జాతీయాదాయం రేటు పెరుగుదలలో హెచ్చుతగ్గులు, ఒనాపా పెరుగుదలవంటి క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్నది. ఈ సమస్యల పరిష్కారంలో రష్యా ఎంతో విలువైన సహాయాన్ని అందజేస్తున్నది.

భారత్‌లో సుమారు 80 పరిశ్రమలకు రష్యా నుంచి ఆర్థిక సాంకేతిక సహాయం లభించింది.

భారత్ తయారు చేసే మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో రష్యా సహాయం చేసిన ఫ్యాక్టరీల ద్వారా 30 శాతం ఉత్పత్తి అవుతున్నది. ముడిచమురు విషయంలో రష్యా సహకారం పొందిన సంస్థల ద్వారా 60 శాతం మేరకు ఉత్పత్తి అవుతోంది. లోహ సామగ్రి విషయంలో 80 శాతం ఉన్నది.

—:o:—

నాఫ్తా ధర తగ్గింపు: రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : కొంతమంది సలహాబడి గల పారిశ్రామికవేత్తల సౌకర్యం కోసరం నాఫ్తా కంట్రోలు ధరను తగ్గించినట్లు నిన్న రాజ్యసభలో కాంగ్రెసు సభ్యులు శ్రీ ఎ. జి. కులకర్ణి, శ్రీ కృష్ణకాంత్ ప్రభృతులు చేసిన ఆరోపణను పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్ తిరస్కరించారు.

సభ్యులు చేసిన అనేక ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ ఎరువుల ఉత్పత్తికై సరఫరా చేసే నాఫ్తా ధర పారిజిడ్, పారిస్టర్, మండలు, ఇతర రసాయనాల ఉత్పత్తికై సరఫరా చేసే నాఫ్తా ధర వేర్వేరుగా ఉన్నట్లు తెలియజేశారు. ఎరువుల ఉత్పత్తికై సరఫరా అయ్యే నాఫ్తా ధర టన్నుకు 486 రూపాయలు ఉండగా, ఇతర వస్తువుల ఉత్పత్తికై సరఫరా అయ్యే నాఫ్తా ధర 1000 రూపాయలని మంత్రి తెలిపారు.

వివిధ వర్తకులు పారిశ్రామికవేత్తలు చేసిన విజ్ఞప్తులను బట్టి ఎరువులు కాకుండా మిగిలిన వస్తువుల ఉత్పత్తికై సరఫరా చేసే నాఫ్తా ధరను టన్నుకు 2300 రూపాయల నుండి 1000 రూపాయలకు తగ్గించినట్లు తెలిపారు.

నాఫ్తా ధరను టన్నుకు 2300 నుండి 1000 రూపాయలకు ఎందుకు తగ్గించారో ప్రభుత్వానికి బాగా తెలుసునని, మహత్‌తాల్, యూనియన్ కార్బైడ్ సాహా బెయిల్స్ వంటి సంస్థలు భారీ మొత్తాలలో లాభాలు చేసుకుంటున్నాయి అని శ్రీ కులకర్ణి, శ్రీ కృష్ణకాంత్ విమర్శించారు.

మహారాష్ట్రలో పోరాటం ఉధృతం : ప్రతిపక్ష శాసనసభ్యుల హెచ్చరిక

బొంబాయి, ఆగస్టు 20: వారంరోజుల నుండి ప్రతిపక్షాలు జరుపుతున్న ఆందోళనను గుర్తించి అయినా ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనకపోతే ప్రతిపక్షాల పోరాటం తీవ్ర తరం కాగలదని యిద్దరుగురు మహారాష్ట్ర ప్రతిపక్షసభ్యులు నిన్న యిచ్చట హెచ్చరించారు. వామపక్షాల మహారాష్ట్ర సంఘర్ష సమితి యీ పోరాటాన్ని జరుపుతోంది.

ప్రజలకు ఆహారధాన్యాలు, కిరసనాయిలును తగినంత సరఫరా చేయాలనీ ఉపాధిహామీ పథకాన్ని అమలు చేయాలనీ కోరుతూ వారం రోజులపాటు జరిగిన ఆందోళనను పురస్కరించిన సందర్భంగా నిన్న శ్రీమతి మృణాల్ ఘోర్ ఎస్. పి., శ్రీ డి. పి. పటేల్ (పి. డబ్ల్యు.పి.)లు ఒక బహిరంగసభలో ప్రసంగించారు.

వరదలవల్ల బంగ్లాదేశ్‌లో ఆర్థిక సంక్షోభం : సమైక్య కృషికి ముజీబ్ విజ్ఞప్తి

ఢాకా, ఆగస్టు 20 : వరదల వల్ల దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి లోనైందని బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ ముజిబుర్ రెహమాన్ జాతి నుద్దేశించి చేసిన రేడియో, టెలివిజన్ ప్రసంగంలో తెలిపారు. మనుగడకే ముప్పు తెచ్చిన ఈ సవాలును ఎదుర్కొనేందుకు సమైక్యంగా కృషి చేయాలని ఆయన దేశ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

ఆహారధాన్యాల కొరత, భరం పెరుగుదల, ద్రవ్యోల్బణం, చమురు సంక్షోభం, సమాజ వ్యతిరేక శక్తుల కార్యకలాపాలు, వరదలు వంటి బహుముఖ సమస్యలను మా క్షిస్తూ, 32 మాసాల క్రితం విముక్తి పొందినది లగాయతూ బంగ్లాదేశ్ ఒకటి తరువాత ఒకటిగా ఈ సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చిందని ప్రధానమంత్రి అన్నారు.

గత 23 సంవత్సరాలుగా పాకిస్తాన్ చేసిన దోపిడి, చూపిన నిర్లక్ష్యం ఫలితంగా ఈ సమస్యలు వారసత్వంగా సంక్రమించాయని ఆయన వివరించారు.

పాకిస్తాన్ బంగ్లాదేశ్‌ను వినియోగదారుల మార్కెట్‌గా వాడుకున్నదని షేక్ ముజిబ్ అన్నారు. "మనం ప్రతి వస్తువు దిగుమతి చేసుకోవలసి వచ్చేది. స్వాతంత్ర్యం లభించిన తరువాత మన ఖజానా ఖాళీగా ఉన్నది. మనకు విదేశీ ద్రవ్యం నిలువలు లేవు. ఫ్యాక్టరీలలో పని నిలిచిపోయింది. రోడ్డు, వంతెనలు ధ్వంసం చేయబడ్డాయి" అని కూడా ఆయన అన్నారు.

గతంలో వరదల ఫలితాన్ని గుర్తించి, పాకిస్తాన్ దీనిని ప్రకృతి విపత్తుగా పరిగణించి నిధులు కేటాయించి ప్రధానమంత్రి తెలిపారు. దేశాన్ని పంట సింధూ దెబ్బతీయగా ఇతర చోట్ల వారు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, డాములు, బరాజులు నిర్మించుకున్నారనీ, బంగ్లాదేశ్‌లో వరదల నిరోధానికి ప్రణాళిక నిపుణుల సైన్యం అయిదు వేలమందికి వారు ఏమాంటి ప్రయత్నం చేయలేదని ప్రధానమంత్రి తెలిపారు.

భారీ ఖర్చు, అంతర్జాతీయ జోక్యం లేనిదే ఒక్క రోజులో ఈ సమస్యలను పరిష్కరించడం సాధ్యంకాదని ఆయన స్పష్టం చేస్తూ, ఉత్పత్తిని అధికం చేసి, అవసరాలను విదేశాలనుండి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బంగ్లాదేశ్‌కు ఆస్తి పంపిణీకి పాక్ విముఖత : ముజీబ్ ఆరోపణ

ఢాకా, ఆగస్టు 20 : అధికార పాకిస్తాన్ సంపదలో బంగ్లాదేశ్‌కు రావలసినవాటాను ఇవ్వడానికి పాకిస్తాన్ విముఖంగా ఉన్నదని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహ్మాన్ ఆరోపించారు.

అవిభక్త పాకిస్తాన్‌లో పెద్దరికమేర్పడ్డాక పుట్టిన్న బంగ్లా ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని పదేపదే స్పష్టమవుతోందని పరోక్షంగా సమాధానంతో ముజిబ్ చెప్పారు.

పాకిస్తాన్ అస్తుల్లోనుండి తమకు రావలసిన వాటా అప్పులు ఎగవేశారు. కొన్నిటి అప్పులలో మా వాటాలను అప్పగించారని వారు విమర్శించారు" అని బంగ్లాదేశ్ ప్రధాని అన్నారు.

బంగ్లాదేశ్‌ను ఇలా దివాలాకోరుగా మిగిలుంచినప్పటికీ స్వాతంత్ర్యం లభించిన మూడేళ్ళకాలంలోనే మంత్రిమండలి పరిధిని పుంజుకుని, త్వరలోనే ఈ సమస్యలను ఎదుర్కొనగలిగిన ప్రణాళిక అమలు అవుతోందని ప్రధానమంత్రి తెలిపారు.

పాకిస్తాన్ బంగ్లాదేశ్‌కు వివిధ రూపాలలో ఇవ్వవలసిన బకాయిలు 10 లక్షల్లో విడుదల చేయకుండా ఆలస్యం చేయడం వలన బంగ్లాదేశ్ ఆర్థిక ప్రణాళికను సవరించి అయిన ప్రస్తావిస్తూ, 10 లక్షల్లో విడుదల చేయకుండా ఆలస్యం చేయడం వలన ఆర్థిక నిధుల సమీకరణ కష్టమైనదని, 1974 ఏప్రిల్ 1 నుండి కేంద్ర మంత్రుల సమక్షంలో సూచన పత్రాలు పంపిణీ చేశారు.

—:o:—

రాష్ట్రాలకు కేంద్ర ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : రాష్ట్రాలకు ప్రణాళిక పద్దులపై ప్రణాళికేతర మూలధన పద్దుల క్రింద 1973—74 లో రు. 303—33 కోట్ల విలువగల ఉత్పన్నాల ఇచ్చిపుచ్చుకుని ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ లోక్‌సభలో చెప్పారు.

మొత్తం నిధులను ఇండియా అంతా రాష్ట్రాలకు పన్ని పద్దుల పంపిణీని ఆదాయపు పన్నుల వసూలు అనుగుణంగా రాష్ట్రాలకు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

MEDICAL

హోమియోపతి డాక్టర్ రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేయండి. వివరములకు.
Board of Homeopathic Practitioners, Punjab, Fazilka (Punjab)

47 వ డ్రా
రాజస్థాన్ స్టేట్ లాటరీస్
17.8.74 న జరిగిన డ్రా లో విజేతలు.
6 బహుమతులు. రు. 500 ఒక్కొక్కటి
A 121119 B 194613
C 122082 D 156277
E 111690 F 191358
యితర సిరీస్‌లో యిదే నెంబర్లకు ప్రతి ఒకటికి రు. 50 వంతున కన్సోలేషన్ బహుమతులు.
డైరెక్టర్, స్టాలోసెవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

ESTD:1921 P.S. తారపావిన్స్ 100% శూరంటీవాటర్‌ప్రూఫ్
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు, మీకావలసినప్రదేశాలలో లభించును
పెనుమోలు సూర్యనారాయణరావు అండ్ సన్స్ ఫోన్ నెం.135 సామర్లకోట, తూ.గో. జిల్లా.

GUARANTEED ELECTRICAL SWITCHES ANCHOR

రేపే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!
ఈ దిగువ కేంద్రములలో

విజయవాడ	-	మేనక (ఏ.సి.)
విజయవాడ	-	రాజకుమారి
హైదరాబాద్	-	బసంత్
హైదరాబాద్	-	రీగల్
సికింద్రాబాద్	-	అలంకార్
విశాఖపట్టణం	-	చిత్రాలయ
విశాఖపట్టణం	-	పరమేశ్వరి
గుంటూరు	-	శేష్‌మహల్
గుంటూరు	-	లిటిల్ కృష్ణా
రాజమండ్రి	-	అప్సర
రాజమండ్రి	-	అశోక్‌మహల్
నెల్లూరు	-	వినాయక సినిమా
విజయనగరం	-	న్యూపూర్ణా
కాకినాడ	-	సినిమా మెజస్టిక్
తెనాలి	-	గెయిటీ
భీమవరం	-	మారుతీ
గుడివాడ	-	గౌరీశంకర్
మచిలీపట్నం	-	లక్ష్మి
ఏలూరు	-	శ్రీ పాండురంగా
అమలాపురం	-	శ్రీనివాస్
అనకాపల్లి	-	సత్యనారాయణ
తణుకు	-	రాయల్
చీరాల	-	ప్రసాద్
ఒంగోలు	-	శ్రీదేవి (ఏ.సి)
శ్రీకాకుళం	-	సూర్య మహల్
చిలకలూరిపేట	-	విజయభాస్కర్
తిరుపతి	-	మినిప్రతాప్ (ఏ.సి)
బళ్లారి	-	సంగమ్
కర్నూలు	-	ఆనంద్ (ఏ.సి)
అనంతపూర్	-	వెంకటేశ్వర
కడప	-	శ్రీనివాస
మదనపల్లి	-	జ్యోతి
వరంగల్	-	నవీన్
ఖమ్మం	-	ప్రభాత్
పర్లాకిమిడి (ఒరిస్సా)	-	లక్ష్మి టాకీస్



ఒకే ఒక భారి వర్షంతో మామూలు గంధకము కొట్టుకుపోతుంది.
అంటిపెట్టుకొని ఉండే ప్రత్యేకమైన పదార్థం దేవిసల్ఫర్‌లో ఉండడంవలన అది గంధకమును ఖాయంగా చాలకాలం నిలచేటట్లు చేస్తుంది

హానూలు గంధకమైతే పర్లం వలన కొట్టుకు పోవచ్చు. దేవిసల్ఫర్‌లో అంటుకొని ఉండే ప్రత్యేకమైన పదార్థం ఉంది. దాని కారణంగా నిలచి ఉండే శక్తి పెరిగి వర్షం వలన కొట్టుకు పోకుండా ఆపుతుంది. ప్రత్యేకంగా మీ మొక్కలకు మీద అడ్డపు రక్షణను కాపాడుతూ సమర్థవంతంగా పనిచేస్తాయి.

దేవిసల్ఫర్ నాణ్యమైన పొడి గనుక నీటిలో సులభంగానూ, త్వరగానూ కరుగుతుంది. ప్రతిసారీ సరియైన, మీకైన స్వచ్ఛ మిశ్రమము తయారవుతున్నప్పటి మీకు నిశ్చయత వస్తుంది. హానూలు గంధకము పని నాణ్యతతో పూతకు తోడవడం వలన ఇబ్బందులు ఉండవు.

దేవిసల్ఫర్ వలన సమకూరేలాభాలు :

(1) స్వచ్ఛ మిశ్రమము సులభంగా తయారు చేసుకోగలరు.

(2) నీటిలోని చురుకైన పదార్థం మొత్తం సమర్థమైన పంపిణీ.

(3) బాగా కాలం నిలచి పనిచేసే స్వచ్ఛ మిశ్రమపు చర్య.

హానూలు గంధకము పిచికారీ కూడా ఇన్ని సమకూర్చుతుంది, అంటుకోకే, మీరొక మంచి హానూలు గంధకము వాడుతూంటే వెంటనే దేవిసల్ఫర్ 80% డబ్ల్యు డి పి వాడడం ప్రారంభించండి.

*సల్ఫర్ మాత్రమే గాకుండా దేవిదయాల్ వారు ఎన్నో రకాల తెగుళ్ళ వినాశనులను సమర్పిస్తున్నారు: డిడిటి, బిహెచ్‌సి, ఎండ్రిన్, కాపర్ ఆక్సిక్లోరైడ్, కార్బరిల్, క్లోరినేటెడ్ క్యాంఫీన్, పెరాథియాన్, మలాథియాన్, క్లోరడేన్, మొదలైనవి.

దేవిసల్ఫర్ 80% డబ్ల్యు డి పి
దేవిదయాల్ ఎగ్రో కెమికల్స్
దేవిదయాల్ (సేల్స్) ప్రైవేట్ లిమిటెడ్ వారి విభాగము
ఢిల్లీ, బొంబాయి 400 010

ప్రధాన కార్యాలయం: దేవిదయాల్ (సేల్స్) ప్రై. లి., క్వీన్ మాన్షన్, 6—9—164, బంజారా రోడ్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్—500001. బ్రాంచి కార్యాలయం : దేవిదయాల్ (సేల్స్) ప్రై. లి., 27—10—32, అల్లా అన్నయ్య వీధి, గుర్జుపాలెం, విజయవాడ—520002. డీలర్లు : 1. శ్రీ వజ్రాల్ అగ్రో సర్వీసెస్, (ఎ) రాయదుర్గ (బళ్లారి) మెయిన్‌రోడ్, గుంటూరు-బళ్లారి, పిన్ : 25, (బి) 26—1—90, పద్మశ్రీ రోడ్, గుంటూరు. * 2. జయా అగ్రో కెమికల్స్, మెయిన్ రోడ్, కాకినాడ. * 3. అనంతలక్ష్మి ఫెర్టిలైజర్, క్రిమినల్ మున్సిఫ్ మార్కెట్ దగ్గర, తాడేపల్లిగూడెం పట్టణ గోదావరి. * 4. టి. రాంబాబు & కో, పటాబూదిగడ. * 5. బగిని లక్ష్మణ్ & సన్స్, నల్గొండ. * 6. కిరణ్ & కో, గాంధీ రోడ్, కర్నూలు. * 7. పార్థసారథి & కో, ఎమ్.జి.రోడ్, సికింద్రాబాద్. * 8. దుర్గా అగ్రో సర్వీసెస్, ఒంగోలు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna. Vijayawada. Phones: 75667 & 75226.